WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూలై 18, 2025 | సంపుటి - 21 | సంచిక 303 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## బలూచి లిబరేషన్ దాడులు
## పాక్ సైన్యం ఉక్కిరిబిక్కిరి
### రెండ్రోజుల్లో 27మంది సైనికుల హతం

బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది.



2

TV3 CHANNEL

6

## బీహార్‌లో నితీష్ ఉచితాల వల
125 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటు ఆఫర్

## మహిళలు ఉపాధి మార్గాలతో ఆర్థిక స్వావలంబన సాధించాలి
- ప్రత్యేక కార్యాచరణతో ఆర్థికాభివృద్ధి
- నూతన సభ్యులతో సంఘాలను బలోపేతం చేసుకోవాలి
- మహిళల పేరుపైనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సీతక్క

2



## మహిళా శక్తికి రుజువు.. ఎమ్మెల్యే రాఘమయి గెలుపు
- రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం
- 5 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ
- ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

4



మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో, నిజాయితీతో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లిలో వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.

# బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు



- జల వివాదాలపై సీఎంల మీటింగ్ కేంద్ర విజయం
- కేంద్రానికి ఇరు రాష్ట్రాలు సమానమే
- బీజేపీలో గ్రూపుల్లేవ్.. ఉన్నదల్లా మోదీ గ్రూపే..
- పార్టీ కోసం కష్టపడే వారందరికీ నిధులిస్తున్నాం
- గ్రూపు రాజకీయాలు చేస్తే టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు
- హుజూరాబాద్‌లో సైకిళ్ల పంపిణీలో కేంద్ర మంత్రి బండి సంజయ్

3

**జమ్మికుంట, (నినాదం):** బనకచర్ల విషయంలో ఇరు రాష్ట్రాలు తలో మాట చెప్పడం ఏ మాత్రం సరికాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంత్రుప్తి వ్యక్తం చేశారు. హుజూరాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్ర మానికి బండి సంజయ్ హాజరయ్యారు.

## కేంద్ర మంత్రి బండికి సిట్ నోటీసులు
ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ ..

ఫోన్ ట్యాపింగ్ కేసులో

9

# క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా
- అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు
- సీఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక



2

**హైదరాబాద్, నినాదం:** తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్య వసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు.

## హెచ్‌సీఏ అక్రమాల వెనక కెటిఆర్, కవిత
తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణ



2

**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది.

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే

### ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా
### నా సవాల్ కేసీఆర్‌కే తప్ప కేటీఆర్‌కు కాదు
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలుకాదు.. ప్రణాళికతో రావాలి

- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా ?
- పక్క రాష్ట్ర సీఎంతో చర్చలు జరపకుంటే ఎలా ?
- తుమ్మడిహట్టికోసం మహ సీఎంతో మాట్లాడుతా
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సీబీఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బీజేపీ
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

2



## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట
గచ్చిబౌలి పీఎస్ కేసు కొట్టివేత

2

**న్యూఢిల్లీ,జూలై17(నినాదం):** కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం.



## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి
- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుకు త్వరగా అనుమతులు
- నూతన రైలు మార్గాలు మంజూరు చేయండి
- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సీఎం రేవంత్

2

## ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా
19నుంచి అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదల



తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025-26గానూ ఉన్నత విద్యా మండలి ఈ షెడ్యూల్ విడుదల చేసింది.

2

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్
భూ కుంభకోణం కేసులో..



**న్యూఢిల్లీ, నినాదం:** కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది.

## సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణకు మద్దతు
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

2



## వల్లభనేని వంశీకి షాక్
- ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి
- హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం



6



## రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం
- హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు
- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు
- మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సీఎం చంద్రబాబు

5



## తిరుమలలో చిరుతల సంచారం
భయాందోళనలో శ్రీవారి భక్తులు

గత కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. చిరుతలు నడకదారులకు దగ్గరలోనే కనిపించడంతో ఆందోళనకు గురవుతున్నారు..

5

## ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య
- తల్లీ కూతుళ్ల మృతి, తండ్రి పరిస్థితి విషమం
- తిరుపతితో జిల్లాలో ఘోర విషాదం





## బలూచి లిబరేషన్ దాడులు

**ఇస్లామాబాద్, నినాదం:**

బలోచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్థాన్ సైన్యానికి ఊపిరి సలుపనివ్వడం లేదు. వరుస దాడులతో విరుచుకు పడుతున్నారు. గత రెండ్రోజుల్లో 27 మంది పాక్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా పోస్టులో వెల్లడిరచింది. బీఎల్‌ఏకు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్‌లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద సైనికులను తరలిస్తున్న ఓ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ బస్సు కరాచీ నుంచి క్వెట్టాకు దళాలను తరలిస్తుండగా ఈ దాడి చోటు–చేసుకొంది. మరో ఘటనలో క్వెట్టాలోని హజార్‌గంజ్‌లో ఐఈడీ పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్‌ఏ వెల్లడిరచింది. మంగళవారం కలాత్‌లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను , బుధవారం గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు– బీఎల్‌ఏ ప్రకటించింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు– చెప్పింది. సమీపంలోని సైనిక కాన్వాయ్‌ను స్నైపర్లు లక్ష్యంగా చేసుకోవడంతో.. ఆ కాన్వాయ్ అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇక ముగ్గురు బీఎల్‌ఏ దళ సభ్యులు చనిపోయినట్లు– వచ్చిన వార్తలను ఖండిరచింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. ఈ క్రమంలో వివిధరకాల వ్యూహాలను అమల్లోకి తెచ్చారు. వీటిల్లో మూడు ఆత్మాహుతి దాడులు ఉన్నాయి. బీఎల్‌ఏ చేసిన మొత్తం దాడుల్లో 700 మందికి పైగా చనిపోయారు. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు– బీఎల్‌ఏ చెబుతోంది. ఈ క్రమంలో 133 వాహనాలను లక్ష్యంగా చేసుకొంది. ఏకంగా ఓ రైలునే హైజాక్ చేసింది. దీంతోపాటు– ఈ ఏడాది మొత్తం 45 వ్యూహాత్మక ప్రాంతాలను పాక్ నుంచి స్వాధీనం చేసుకొన్నట్లు– గణాంకాలు చెబుతున్నాయి.

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

హైదరాబాద్ :

తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడిరచింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు– ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ–ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండిరచారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చుకునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు– హరీశ్ చెప్పారు.

## హెచ్‌సిఏ అక్రమాల వెనక కెటిఆర్, కవిత

**హైదరాబాద్, నినాదం:**




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏలో అక్రమాల వెనుక మాజీ మంత్రి కేటీఆర్ , ఎమ్మెల్సీ కవిత హస్తముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు టీసీఏ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొందరు అక్రమార్కులు కూడా ఉన్నారని.. వారిపైనా విచారణ జరిపించాలని కోరారు. జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలావుంటే ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడిరది. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వ్యవహారంలో తలదూర్చడంతో అధికారులు ఎలక్షన్ రెడ్డిపై వేటు వేశారు. కాగా, హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్‌లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు– హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా

హైదరాబాద్ :

తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025–26గానూ ఉన్నత విద్యామండలి ఈ షెడ్యూల్ విడుదల చేయగా.. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. ఎప్‌సెట్, సీసీబీ, జోసా షెడ్యూల్‌కు అనుగుణంగా దీనిని రూపొందించారు. అప్లికేషన్లతో పాటు ఇతర వివరాల కోసం అధికార వెబ్‌సైట్ ను సంప్రదించాలని ఉన్నత విద్యామండలి సూచించింది. దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా కళాశాలలో సమర్పించవచ్చు. అభ్యర్థులు కళాశాల మేనేజ్‌మెంట్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ కళాశాలలకు దరఖాస్తు చేయాలనుకుంటే, ప్రతి కళాశాలకు ప్రత్యేకంగా దరఖాస్తు, రుసుము చెల్లించాలి. అర్హత పరీక్షలో 50శాతం మార్కులు లేదా 10 పాయింట్ల స్కేల్‌పై 5 ఈఏఆ సాధించిన కఒ లేదా కఒ స్పాన్సర్డ్ అభ్యర్థులను భర్తీ చేయవచ్చు. వీరికి సీట్లలో 15శాతం వరకు అవకాశం కల్పించారు. ఎన్‌ఆర్‌ఐ కోటాలో ఖాళీగా ఉన్న సీట్లను నిట్ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. వీరు అర్హత పరీక్షలో 45శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పైన పేర్కొన్న కేటగిరీల తర్వాత మిగిలిన సీట్లను అర్హత సాధించిన అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఇంకా సీట్లు– ఖాళీగా ఉంటే, అర్హత పరీక్షలో 45శాతం రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు 40శాతం మార్కులు సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలి.

# కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషమే

**న్యూఢిల్లీ,జూలై17(నినాదం):**

రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడి హట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు–న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ– చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం



లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే–టె–డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్యర వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

**న్యూఢిల్లీ, నినాదం:**



తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (ASIP) ప్రాజెక్ట్, మైక్రో LED డిస్ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్ కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు EMC 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. రీజినల్ రింగ్ రైలు.. డ్రైపోర్ట్–బందరు ఓడ రేవు అనుసంధాన మార్గాలు తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్–కృష్ణా (122 కి.మీ.– అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తి–మాచర్ల (100 కి.మీ.–అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్–గద్వాల (296 కి.మీ.–అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్–మర్యాలగూడ (97 కి.మీ.–అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

**న్యూఢిల్లీ, నినాదం:**

కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపూర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్‌ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్‌మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు.అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వర్‌ద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది.

## సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి

హైదరాబాద్ , నినాదం:

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు– చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ`లాంట్లు–, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ–, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు.



# మహిళలు ఉపాధి మార్గాలతో ఆర్థికస్వావలంబన సాధించాలి

**- మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో మహిళల ఆర్థికాభివృద్ధికి అడుగులు వేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సిఈఓ సేర్ప్ పి. కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కలలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమదేనన్నారు, ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు నియోజకవర్గంలో బ్యాంకు లింకేజీల ద్వారా 2024– 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025– 26 ఆర్థిక సంవత్సరానికి 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

### మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఎమ్మెల్యే**

మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నలుగురికి కుట్టు మిషన్లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏపిఎంలు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో

# పనిచేయాలి

### బోనాలు, వర్షాకాలంపై అధికారులతో సమీక్ష

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కాప్రా, జూలై 17 (నినాదం):** బోనాల ఉత్సవాలు, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అధికార యంత్రాంగాలు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. కాప్రా సర్కిల్ ఉప కమిషనర్ జగన్ ఆధ్వర్యంలో గురువారం సౌత్ కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో బోనాల జాతర, వర్షాకాలం అత్యవసర బృందాల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈనెల 20వ తేదీన జరగనున్న బోనాల ఉత్సవాలలో అమ్మవారి దేవాలయాలకు వెళ్లేందుకు రోడ్లు, వీధి దీపాలు, భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇక ఆలయాలకు వచ్చే రోడ్లపై గుంతలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. అలాగే వర్షాకాలం నేపథ్యంలో అత్యవసర బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం మాన్సూన్ బాధ్యతలను హైడ్రా చేపడుతున్న నేపథ్యంలో... వారితో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా డీసీ జగన్, ఈఈ నాగేందర్ మాట్లాడుతూ... కాప్రా సర్కిల్ పరిధిలో బోనాల ఉత్సవాలకు ఆలయాల వద్ద రోడ్డు మరమ్మత్తులు ఇతర సౌకర్యాలకు రూ.11.30 నిధులు, మాన్సూన్ పనులకు రూ.50 లక్షల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఇక డివిజన్ల వారిగా అమ్మవారి ఆలయాల వద్ద అన్ని సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాల అధికారులను సమన్వయపరచుతూ... పనుల పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఇక వర్షాకాలం దృష్ట్యా హైడ్రా విభాగం అధికారులకు జిహెచ్ఎంసి, విద్యుత్, జలమండలి, పోలీస్ తదితర విభాగాల అధికారులతో కొత్తగా కోఆర్డినేషన్ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూపులో వచ్చే ఆదేశాలనుసారంగా అధికార యంత్రాంగాలు సమన్వయంతో పనిచేసేలా ప్రణాళిక చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలు విభాగాల అధికారులు వారు చేపట్టే పనులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో... కుషాయిగూడ ఏసిపి వై వెంకట్ రెడ్డి, మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి, ఇన్స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి, రవికుమార్, సైదులు, జలమండలి డిజిఎమ్ సతీష్, జవహర్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శివశంకర్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన్ శేఖర్ , విద్యుత్, హైడ్రా, జిహెచ్ఎంసి, తదితర విభాగాల అధికారులు, సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**
**O.S. No. 773 OF 2025**

**Between:**
**P. Arundhati W/o. Late P. Raghunath Reddy,** ...Plaintiff

**AND**

**1. P. Srinivas Reddy**
**2. All Concerned** ... **Defendants**

The Plaintiff has filed the above suit to declare herself as a Class-I legal heir of her Late son Mr. P. Manikanth and also to declare herself as the successor and possessor of the suit schedule properties viz: 1) Southern portion of the first floor bearing Municipal No.2-2-1132/1/ 1FF and 2) Northern portion of the second floor bearing Municipal No.2-2-1132/1/2/SF situated at New Nallakunta, Hyderabad. The above suit is posted on 09-09-2025 at 10:30 AM for appearance of the Defendants. Any person or persons who seek to oppose the claim made by the Plaintiff may appear either in person or through their Counsel, failing which the matter will be decided ex-parte.

**II BY ORDER OF THE HON'BLE COURT II**
**K. KARUNA RAWAL**
ADVOCATE
Office Address: 6-1-318/1, Flat No. 101, Sai Ridah Jeevan Residency, Near Sai Baba Temple, Padmarao Nagar, Secunderabad - 500 020. Mobile: 9966897702

**IN THE COURT OF THE I ADDL SENIOR CIVIL JUDGE CUM I ADDL CHIEF JUDICIAL MAGISTRATE R.R.DISTRICT AT: L.B.NAGAR**
**O.S. No: 145 OF 2025**

**Between:**
**Nutulapati Ravisahankar S/o late N. Ramakrishna Rao,** aged 56yrs Occ: service,Smt. N. Rajamani W/o **late N.Ramakrishna Rao**, aged 82yrs Occ: service Both 1 & 2 R/o 12-13-784 G/F street No 1,Kimtee colony. Tarnaka, Sec'bad ....**Plaintiffs**

**AND**

1. The MRO/Thasildar, Sec'bad Mandal, Sec'bad District,
2. All Concerned

**To**
ALL Concerned .....**Defendants**

Please take notice that the above OS filed by the Plaintiff against you, for suit for Declaration of legal heirs & stands posted to 4-08-2025 @ 10.30 A.M. for your appearance. If you fail to attend and appear before the Court on above mentioned day and at that time either in person or through an Advocate/Pleader duly instructed, the matter will be heard and decided Exparte.

**SCHEDULE OF THE PROPERTY (A)**
All that plot of land bearing Plot No 666 admeasuring 300 Sq yds (equivalent to 250.8 Sq mts) within the approved layout and forming part of survey No 125 situated at Almasguda village, Hayathnagar mandal, R.R.District and bounded as follows:- NORTH : Plot No 667, EAST Plot No 659, WEST 25" wide road SOUTH:Plot No 665

**SCHEDULE OF THE : PROPERTY (B)**
All that piece of land marked as plot No 2885 of Shankar hills colony admeasuring 500 Sq yds equivalent to 418 Sq mts forming a part of the sanctioned layout plan of S.No. 111, 134 to 139, 148/A/1, 149 to 158. 159/A, 161, 162, 165, 166, 171, 178 to 180, 181/A, 183, 189 to 191 situated at Vattinagulapalli village, Rajedranagar Taluk, R.R.district with the limits of Vattinagulapalli gram panchayat and bounded by: EAST Plot No 2886, WEST: Plot No 2884, NORTH : 30"-0" wide road, SOUTH : Plot No 2894

**(BY ORDER OF THE COURT)**
**M/s TSV CHAKRAVARTHY**
**SAIBABA PAMPANA**
ADVOCATES
Flat No 301, MIG II 738, KPHB Colony, KUKATPALLY HYDERABAD-85

केनरा बैंक
भारत सरकार का उपक्रम

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ

सिंडिकेट Syndicate

**రీజినల్ ఆఫీస్, ఆపరేషన్స్ సెక్షన్**
**రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ నార్త్**
**ఇ-మెయిల్: oprrohyd2@canarabank.com**
**సెల్: 9966666005, 9177761439**

### లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియుజేయునది ఏమనగా ఈ నోటీసులో పేర్లు గల వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవలి లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్‌ఓఏ వారికి తిరుగు రశీదు (ఏడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/ నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పలుమార్లు పంపినప్పటికి లాకర్ అద్దెదారులు/ ఎల్‌ఓఏ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ యొక్క అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంక్‌వారు లాకర్లను బలవంతముగా తెరువబడును.

| క్ర.సం. | బ్రాంచ్‌పేరు/ సంప్రదించు నెం. | లాకర్ నెం. | లాకర్ అద్దె బకాయిలు (జరిమాన మినహాయించి) | బలవంతముగా తెరుచుటకు కారణాలు | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|---|
| 1 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006757467 | 2,360.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | డా॥ అహ్మద్ సయీద్ ఉల్ హెచ్ ఇ.నెం. 9-4-132/1, మెహబూబ్ కాలనీ, టోలి చౌకి, హైదరాబాద్ తెలంగాణ |
| 2 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006823476 | 8,260.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | తప్ప నర్మద, ఫ్లాట్ నెం. 301, జ్యోతి స్ప్లెండర్ 111, శ్రీనగర్ కాలనీ హైదరాబాద్ హైదరాబాద్ తెలంగాణ |
| 3 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006757248 | 14,034.26 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | పి. శారద, 6 3 94 ఎ 3 ప్రేమ్ నగర్ ఖైరతాబాద్ హైదరాబాద్ తెలంగాణ |
| 4 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006704520 | 24,780.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | పిఎస్ఎస్ మూర్తి, 10-5-14 మాసబ్‌ట్యాంక్ హైదరాబాద్-500 028 హైదరాబాద్ తెలంగాణ |
| 5 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006797594 | 14,160.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | 5. శ్రీమతి కె సత్య, 402, విష్ణు ప్రైడ్ రోడ్ నెం. 3 బంజారాహిల్స్ హైదరాబాద్ తెలంగాణ |
| 6 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006778524 | 5,213.84 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | డా॥ సయ్యద్ ఫజల్ మెహ్ది, 431, ఇండస్ వ్యాలీ గండంగూడ పీరంచేరు హైదరాబాద్ తెలంగాణ |
| 7 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006806809 | 6,737.77 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | అస్మా అఫ్రీన్, ఇ.నెం. 12-2-831/52, ఎంఐజిహెచ్, ఫ్లాట్ 58 నఫీస్ రెసిడెన్సీ, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 302, మెహదీపట్నం, హైదరాబాద్, టిఎస్. |
| 8 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006844088 | 7,080.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | అప్పాల పద్మావతి, భర్త వై ఎల్ శ్రీనివాస్ ఇ.నెం. బి-3, ఎఫ్-2, హెచ్ఐజి క్వార్టర్స్. బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ తెలంగాణ |
| 9 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006720564 | 2,360.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | నఫీజ్ జహాన్, ఇ.నెం. 10-6-184 ఫస్ట్ లాన్సర్ అహ్మద్‌నగర్ హైదరాబాద్ తెలంగాణ |
| 10 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006789175 | 8,130.30 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | బక్షీర్ మొహియుద్దీన్ రషీద్ మరియు సల్మా నూర్, జెడ్డా సైకియాట్రిక్ హాస్పిటల్ పిఒ. బాక్స్ 1276, జెడ్డా 21431 సౌదీ అరేబియా సౌదీ అరేబియా ఇతరులు |
| 11 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006798543 | 18,880.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | డెక్కన్ ఇంపెక్స్, ప్రొప్రైటర్: రహీం ఉజ్ జమా ఖాన్ డి బ్లాక్ ఫ్లాట్ నెం 402 నఫీస్ రెసిడెన్సీ, ఎ.సి.గార్డ్స్ హైదరాబాద్ టిఎస్ |
| 12 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006721539 | 9,440.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | ఎంఎ సమద్, 10-4-771/82/సి/5 మాసబ్‌ట్యాంక్ హైదరాబాద్ తెలంగాణ |
| 13 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006786498 | 9,101.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | మహ్మద్ రియాజ్ అలీ, పిఒ. బాక్స్ 673 రియాద్ మిలిటరీ హాస్పిటల్ పిబి నెం 7897 రియాద్ 11159 కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా |
| 14 | డిపిడిఓ (డిపి 13051) బ్రాంచ్ ఫోన్ నెం. 04023436966/7978663011 | 123006789735 | 8,992.19 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | షానవాజ్ జాహెద్, భర్త ఎంహెచ్‌డి మజహరుద్దీన్ అహ్మద్ ఇమ్తియాజ్ మంజిల్ ఇ.నెం. 23-2-233 మొఘల్‌పుర, హైదరాబాద్-2 తెలంగాణ |
| 15 | గాంధీనగర్ (డిపి 0848) 7382566739 | 123006308342 | 7,080.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | వి.ఎల్.ఎన్. రాహుల్, 1-3-183/40/69 ఎస్‌బిఐ కాలనీ న్యూ బకారం 500080. |
| 16 | హైదరాబాద్ వెంగళరావు నగర్ (డిపి 6108) 9701995782 | 30556020000407 | 9,387.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | బి. విశ్వ ప్రసాద్, ఇ.నెం 41 ఎస్.ఆర్.టి., 7-1-621/211 సంజీవ రెడ్డి నగర్ హైదరాబాద్ 500038 |
| 17 | హైదరాబాద్ వెంగళరావు నగర్ (డిపి 6108) 9701995782 | 30556020000445 | 9,353.05 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | పద్మనాభం, స్టేట్ బ్యాంక్ కాలనీ భీమవరం 534201 |
| 18 | హైదరాబాద్ లింగంపల్లి (13014) 9949943222 | 30146010001882 | 7,080.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | రాచూరి వెంకట్ సైరా, 26100 డబ్ల్యు 12 మైల్ రోడ్ ఎపిటి 239 సౌత్ ఫీల్డ్ ఎంఐ 48034 |
| 19 | హైదరాబాద్ లింగంపల్లి (13014) 9949943222 | 30096010000274 | 5,505.69 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | ఎస్ యాదమ్మ, 9-123 శ్రీరామ కాలనీ ఉప్పల్ హైదరాబాద్ 500019 |
| 20 | హైదరాబాద్ గోల్కొండ (13009) 7708228143 | 30146010002122 | 7,080.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | మహ్మద్ సర్వర్ అహ్మద్, తండ్రి షేక్ బిక్కన్, అడ్వకేట్ ఇ.నెం. 13-6-823/10 హాషీమ్‌నగర్ లంగర్‌హౌస్ ఎం.నెం.9394800136 500008 |
| 21 | హైదరాబాద్ గోల్కొండ (13009) 7708228143 | 30096010000761 | 7,080.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | జరీనా బేగం భర్త అఫ్సర్ మియాన్ సర్వే నెం 18 అంబేద్కర్ కాలనీ మైలర్‌దేవ్‌పల్లి రాజేంద్రనగర్ 500052. |
| 22 | హైదరాబాద్ గోల్కొండ (13009) 7708228143 | 123008074003 | 8,398.15 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | మహ్మద్ యూనస్, ఇ.నం 9-3-58/177 కంపెనీ బాగ్ లంగర్ హౌస్ 500008. |
| 23 | హైదరాబాద్ చిక్కడపల్లి (13003) 9704680368 | 30036020000877 | 9,343.59 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | వినయ కుమార్ నాయుడు ఎం. ఇ.నెం. 1-1-18/110-113 జి-4 శ్రీలక్ష్మి గణపతి అపార్ట్‌మెంట్ జవహర్‌నగర్ ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 500020 |
| 24 | హైదరాబాద్ చిక్కడపల్లి (13003) 9704680368 | 30036010001647 | 13,924.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | బి చంద్రావతి, 1-9-53/7, స్ట్రీట్ నెం 18 రాంనగర్ 500044. |
| 25 | హైదరాబాద్ చిక్కడపల్లి (13003) 9704680368 | 30036020000360 | 15,340.72 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | కృష్ణ మాల.పి, ఇ.నెం. 1-1-336/111/1 వివేక్ నగర్ చిక్కడపల్లి 500020 |
| 26 | హైదరాబాద్ చిక్కడపల్లి (13003) 9704680368 | 123007970252 | 32,917.20 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | శ్రీనివాస్ వెంకట రావ్, 1-1-385/21 గాంధీ నగర్ హైదరాబాద్ 500020. |
| 27 | హైదరాబాద్ చిక్కడపల్లి (13003) 9704680368 | 30036010001574 | 9,440.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | విమల ఆర్, వివేక్ నగర్ హైదరాబాద్ 500024 |
| 28 | ఖైరతాబాద్ బ్రాంచ్ (13051) 8295008171, 9440905013 | 30156010001330 | 6,971.19 | గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయుట లేదు మరియు గత 3 సంవత్సరాల నుంచి ఖాతాదారు అద్దె చెల్లించలేదు | శివ కుమార్ రెడ్డి ఎం, ఫ్లాట్ నెం 13 వనితా హౌసింగ్ సొసైటీ బాపూజీ నగర్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ 500004 |
| 29 | ఖైరతాబాద్ బ్రాంచ్ (13051) 8295008171, 9440905013 | 30156010000700 | 12,390.00 | గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయుట లేదు మరియు గత 3 సంవత్సరాల నుంచి ఖాతాదారు అద్దె చెల్లించలేదు | జి అరుణ, ఫ్లాట్ నెం 109, ఉస్మానియా యూనివర్శిటీ టీచర్స్ కాలనీ, సైనిక్‌పురి హైదరాబాద్ 500015 |
| 30 | ఖైరతాబాద్ బ్రాంచ్ (13051) 8295008171, 9440905013 | 30156010000656 | 17,110.00 | గత 7 సంవత్సరాలుగా లాకర్ పనిచేయుట లేదు మరియు గత 3 సంవత్సరాల నుంచి ఖాతాదారు అద్దె చెల్లించలేదు | వై నాగ కుమారి, ఇ.నెం. 6-1-319/బి/39 సిఐబి క్వార్టర్స్ ఖైరతాబాద్, హైదరాబాద్-500004 |
| 31 | గద్వాల్ (4177) 8985341772 | 34226050000090 | 3,488.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | జైపాల్ రెడ్డి, తండ్రి బుచ్చి రెడ్డి ఇ.నెం 2 12 ఉదండపూర్ ఇటిక్యాల్ మహబూబ్‌నగర్ తెలంగాణ 509128 |
| 32 | గద్వాల్ (4177) 8985341772 | 34226050000028 | 3,540.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | నారాయణ నాగపురి, ఇ.నెం 6 38 గడ్డబస్వాపురం వీపనగండ్ల మహబూబ్‌నగర్ వీపనగండ్ల-509125 |
| 33 | గద్వాల్ (4177) 8985341772 | 34226050000085 | 3,540.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | ప్రేమ్ రాజ్ హరిజన, తండ్రి సుంకన్న హరిజన ఇ.నెం. 25 67 హరిజనవాడ ఐజమండల్ ఐజజా-509127 |
| 34 | గద్వాల్ (4177) 8985341772 | 34226050000051 | 3,540.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | శ్రీ దేవి గోండి, భర్త జి బాల్ రెడ్డి ఇ.నెం 4 5 లతి పురం గద్వాల్ 509125 |
| 35 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 30106010002776 | 2,360.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | అఖిలాండేశ్వరి వై 1-10-45 అశోక్‌నగర్ హైదరాబాద్ 500020 |
| 36 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 30106010000189 | 2,360.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | అనిత శ్రీనివాస్ బి 11 336 80 వివేక్ నగర్ చిక్కడపల్లి 500020. |
| 37 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 30106010001123 | 1,865.48 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | రాజలింగం ఎ 1-1-300/1/ఎ/1 అశోక్‌నగర్ హైదరాబాద్ 500020 |
| 38 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 30106010000975 | 4,243.69 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | రవీందర్ రావు ఎ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (యుఐఐసి) ఇ.నెం. 1-10-131/ఎ. స్ట్రీట్ నెం. 9, అశోక్‌నగర్ 500020. |
| 39 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 30106010001943 | 5,053.74 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | కె. మోహన్ రావు ఇన్‌స్పెక్టర్ విజిలెన్స్ O/O ATHE IGP VIG HYD 500020 |
| 40 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 30106010002067 | 5,205.22 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | రఘురాజ్ ఎస్ భలేరావు చార్టర్డ్ అకౌంటెంట్ 5-9-22/69 ఆదర్శనగర్. |
| 41 | అశోక్‌నగర్ (13010) 7903237411 | 123007087819 | 24,009.52 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | సునీత మారింగంటి భర్త రంగా చారీ ఎం 2-1-512/6, ఎస్‌బిహెచ్ లేన్ నల్లకుంట 500044. |
| 42 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546010000877 | 2,360.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | సుచరితహో రెడ్డి భర్త కె. సాయినాథ్ రెడ్డి 8-1-346/11 సబ్జా కాలనీ తోలిచౌకి 924283778 500008. |
| 43 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546010001063 | 4,064.02 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | బి. శ్రీనివాస్, తండ్రి ప్రసాద రావు 13-6-437/1/2ఎ/36 లక్ష్మీనగర్, కార్వాన్ 9866976949 500028 |
| 44 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546010000250 | 4,720.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | జానకి రాణి. వై, 101, గురునాథ్ సదన్ బృందావన్ కాలనీ టోలిచౌకి 500008. |
| 45 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546010000881 | 3,069.66 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | ఎస్. మల్లా రెడ్డి, 4-182, వీకర్స్ సెక్షన్ కాలనీ సాయిరాం కాలనీ మణికొండ 500075. |
| 46 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546030000024 | 13,951.03 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | సూర్య ప్రకాష్ రావు, 8-1-523/101 బృందావన్ కాలనీ టోలిచౌకి 500008. |
| 47 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546010000674 | 6,987.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | మహ్మద్ రహీముద్దీన్, ఫ్లాట్ నెం. 57 రాధా నగర్ ఫేజ్-2 సర్వే నెం. 15/1 హైదర్‌షా కోటే రాజేంద్రనగర్ మండల్ 500008 |
| 48 | హైదరాబాద్ టోలిచౌకి-ii (13054) 8527438520 | 30546020001426 | 14,652.59 | 3 సంత్సరములకు పైగా బకాయిలు/ 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | ప్రత్యూష గోరింక, తండ్రి జి. జగన్ మోహన్ రావు 1806 పోలారిస్ బి మీనాక్షి స్కై లాంజ్ ఖానామెట్, కొండాపూర్ 9985768000 500084 |
| 49 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006341427 | 5,496.23 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | షహ్నాజ్ ఖురైషి, 10-5-113 అహ్మద్‌నగర్ హైదరాబాద్ 500 028 |
| 50 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006340261 | 7,080.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | సైదా అతియా ఫాతిమా ఎఫ్, 10-4-13/11/17 నెహ్రూ నగర్ మాసబ్ ట్యాంక్ 500028 |
| 51 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006355152 | 9,440.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | మహ్మద్ అతౌర్ రెహ్మాన్, పి ఓ బాక్స్ 20394 అల్-ఖోబర్: 31952 ఫ్యాక్స్ నెం 8955089 500028 |
| 52 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006314779 | 9,440.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | పెండ్లి హరిణి, భర్త ఎస్. కుమార స్వామి 505 ప్లెసెంట్ ఎన్‌క్లేవ్ మాసబ్‌ట్యాంక్ మెహిదీపట్నం హుమాయున్‌నగర్ 500028 |
| 53 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006353671 | 9,216.16 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | సలేహా జబీన్, పోస్ట్ బాక్స్ నం.4261 జెడ్డా 21491 కింగ్‌డమ్ ఆఫ్ సౌది అరేబియా 500028 |
| 54 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006301623 | 7,107.48 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | సమీనా నస్రీన్, 10-4-771/15/1 ఫ్లాట్ 101 శ్రీ రామ్ నగర్ కాలనీ 500028. |
| 55 | హైదరాబాద్ అహ్మద్‌నగర్ (1622) 8431313062 | 123006330906 | 9,440.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | షకీలా రహమత్ ఎండి, ఫ్లాట్ 202 ఇ.నెం. 11-5-293 మొఘల్ మెజోనైట్ అపార్ట్‌మెంట్స్, రెడ్‌హిల్స్, 500028. |
| 56 | సికింద్రాబాద్ సరోజిని దేవి రోడ్ (0845) 9916268539 | 123009661602 | 16,520.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | రోమేష్ బాబు సి తండ్రి శ్రీ వెంకట రాజు, ఓ/ఓ గురుకేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, 1/11/251/4/డి, 5వ అంతస్తు, తిరుమల హైట్స్, బేగంపేట్ 500016 |
| 57 | సికింద్రాబాద్ సరోజిని దేవి రోడ్ (0845) 9916268539 | 123004209219 | 4,640.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | ఎస్. రాజన్ ఎలియాస్, ఫ్లాట్ నెం 5 20-79/2 గౌతమ్ నగర్ మల్కాజ్‌గిరి 500047 |
| 58 | హైదరాబాద్ జూబ్లీ హిల్స్ (02493) 9963213601 | 123001427013 | 8,348.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | డి గిరిధర్, 16.11.310/2/2/ఎ సలీమ్ నగర్ మలక్‌పేట్ 500036 |
| 59 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9844053082 | 123006383152 | 16,477.00 | 3 సంత్సరములకు పైగా బకాయిలు | ఎం పద్మారావు, 3-2-240 సోమ సుందరం సికింద్రాబాద్, మారెడ్‌పల్లి, హైదరాబాద్ 500026 |
| 60 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9844053082 | 123006239890 | 60,925.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | కె రాంసుదర్శన్, ఫ్లాట్ నెం 12ఎ సూర్య ఎన్‌క్లేవ్ ట్రిముల్ గెర్రీ, సికింద్రాబాద్ -500015 |
| 61 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9844053082 | 123006233723 | 24,574.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | కృష్ణ వేణి, 3-5-1105, నారాయణగూడ, మారేడ్‌పల్లి, హైదరాబాద్-500026 |
| 62 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9844053082 | 123006352167 | 24,780.00 | 7 సంవత్సరముల కంటే పైగా లాకర్ నిర్వహించుట లేదు | సతీష్ నాయక్, నెం. 5, మేఘన మనోర్, ఓల్డ్ లాన్సరోడ్, సికింద్రాబాద్, హిమాయత్ నగర్-500027 |

తేది: 17.07.2025, ప్రదేశము: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరాబ్యాంక్

# బనకచర్లపై తలోమాట చెప్పడం సరికాదు






**జల వివాదాలపై ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ కేంద్ర తొలి విజయం**

**కేంద్రానికి ఇరు రాష్ట్రాలు సమానమే**

**హుజరాబాద్‌లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్**

**జమ్మికుంట, జూలై 17 (నినాదం):** బనకచర్ల విషయంలో ఇరు రాష్ట్రాలు తలో మాట చెప్పడం ఏ మాత్రం సరికాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి నెలకొన్న జల వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించిందన్నారు. ఇరు రాష్ట్రాలు వేర్వేరు ఎజెండాలతో సమావేశానికి హాజరయ్యానని, అయినప్పటికీ ఆయా ఎజెండాలలోని అంశాలపై నిపుణులు, ఉన్నతాధికారులతో ఎక్స్ పర్ట్ కమిటీని నియమించిందన్నారు. కేంద్రం సాధించిన తొలి విజయమిది అని పేర్కొన్నారు. ఈరోజు హుజూరాబాద్ లో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలతో కలిసి మాట్లాడారు. కేంద్రం ఈ విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పూర్తిగా స్వాగతిస్తున్నా. ఏళ్ల తరబడి రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలున్నాయి. దీనిన బూచిగా చూపి కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయి. అందుకే ఈ వివాదాల పరిష్కారం కోసం కేంద్రం ఫెసిలిటేటర్ పాత్రను పోషించిందని తెలిపారు. బుధవారం జరిగిన మీటింగ్ తరువాత రెండు రాష్ట్రాల సీఎం, మంత్రులు బనకచర్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యమేసింది. లోపలఏం జరిగిందో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పష్టం చేయాలి. నిన్న కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. వాస్తవానికి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేర్వేరుగా సొంత ఎజెండాతో మీటింగ్ కు వెళ్లారు. కేంద్రానికి ఇరు రాష్ట్రాలూ సమానమే. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతోనే ఇరు రాష్ట్రాల సీఎంతో మీటింగ్ పెట్టింది. ఇది కేంద్రం సాధించిన విజయం. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు వెంటనే ఆ కమిటీ ముందు హాజరై ఆయా అంశాలపై అభ్యంతరాలను వ్యక్తం చేయాలని కోరుతున్నా. కేంద్రం ఇంత మంచి నిర్ణయం తీసుకున్నా కనీసం ఇరు రాష్ట్రాల సీఎంలు కనీసం కృతజ్ఞత తెలపకపోవడం వారి విజతకే వదిలేస్తున్నానన్నారు. జల వివాదాలపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు విడ్డూరం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీలో నాటి ప్రభుత్వంతో కుమ్మక్కై క్రిష్ణా జలాలను ఏపీకి తాకట్టు పెట్టారు. ఈ ప్రభుత్వం కూడా అదే పంథాలో ఉన్నట్లుంది. ఈ రెండు పార్టీల పాలనవల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ చాలా క్లియర్ గా ఉంది. 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే అందజేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదించే బాధ్యతను మేం తీసుకుంటాం. అట్లా కాకుండా 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. రాష్ట్రంలో 51 శాతం బీసీ జనాభా ఉంది. అందులో 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తాననడం ఎంత వరకు కరెక్ట్? అందులోనూ మోదీ ప్రభుత్వం ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తోంది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది. గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి బీసీల పొట్ట కొట్టారు. ఇక 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు అమలు చేస్తే ఇక స్థానిక సంస్థల్లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరగబోతోంది. బీసీ సంఘాలు వీటిని గమనించాలని కోరుతున్నా. కాళేశ్వరం ప్రాజెక్టులో ఇరిగేషన్ అధికారుల అవినీతిని చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఏసీబీ దాడుల్లో వందల కోట్లు పట్టుపడుతున్నాయి. కాళేశ్వరంలో అంచనాల పెంచి ఏ విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందో వీళ్లను చూస్తే అర్థమైతోంది. ఇవిగాకాకుండా డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేస్ సహా కేసీఆర్ కుటుంబంపై ఎన్నో అవినీతి కేసులున్నా... గత 19 నెలలుగా ఒక్కటంటే ఒక్క కేసు విషయంలోనూ కేసీఆర్ కుటుంబాన్ని దోషులుగా తేల్చలేకపోయింది. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలకు ఇది నిదర్శనం. రెండు పార్టీలు కుమక్కయ్యాయి. తక్షణమే కాళేశ్వరంసహా బీఆర్ఎస్ అవినీతి స్కాంలపై సీబీఐ విచారణ కోరితే జరిపేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఈనెల 24న విచారణకు రావాలని సిట్ పోలీసుల నుండి సమాచారం వచ్చింది. ఈనెల 24న విచారణకు హాజరవుతా. ఫోన్ ట్యాపింగ్ విషయంలో నాకు తెలిసిన వాస్తవాలన్నీ సిట్ ముందుంచుతా. భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు లేదు. ఉన్నదల్లా మోదీ గ్రూప్. బీజేపీ గ్రూప్. బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఉండదు. జెండా కోసం, పార్టీ కోసం పనిచేయాలి. అంతే తప్ప వ్యక్తి కోసం పనిచేస్తే ప్రోత్సహించే ప్రసక్తే లేదు. బండి సంజయ్ వర్గమైనా సరే... ఇంకే వర్గమైనా సరే. ఉపేక్షించే ప్రసక్తే లేదు. టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అసలు బీజేపీలో వర్గాల ఊసే లేదు. ఎక్కడా లేనిదే ఇక్కడే ఫలానా వర్గమనే వాదనలు ఎందుకొస్తున్నయ్. ఇక్కడ నా పక్కన కూర్చున్న వాళ్లలో ఇంతకుముందు ఎవరితో ఉన్నారో మీకు తెలుసు? ఇప్పుడు వీళ్లంతా పార్టీలోనే ఉన్నారు కదా? అంతెందుకు ప్రతి గ్రామంలో ఏ వర్గం వాళ్లు వచ్చినా సంబంధం లేకుండా పార్టీ కోసం కష్టపడుతున్న వాళ్లను గుర్తించి వాళ్లకు ఎంపీ లాడ్స్, ఈజీఎస్ నిధులను అందిస్తున్నా. పార్టీ కోసం కష్టపడే వారిని గెలిపించే బాధ్యత మాపై ఉంది. అందుకే తెలంగాణలో అత్యధికంగా 219 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులను కరీంనగర్ పార్లమెంట్ కు తీసుకొచ్చి రోడ్లు వేయిస్తున్నా. ఈసారి మరో రూ.150 కోట్లదాకా సీఆర్ఐఎఫ్ నిధులు తీసుకురాబోతున్నా. అట్లాగే అడిగిన వాళ్లందరికీ బోర్లు వేయిస్తున్నా. అయితే కొందరు కావాలనే గిరిగీసుకుని ఫలానా వర్గమని మాట్లాడితే మాత్రం వాళ్లకు టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అది బండి సంజయ్ వర్గమైనా సరే. ఇకనైనా అట్లాంటి వర్గాలను పక్కనపెట్టి అందరూ కలిసి ఒకేతాటిపైకి రావాలి. మీకు ఇంకో విషయం చెప్పాలే. పార్లమెంట్ ఎన్నికల్లో నేను 2.25 లక్షల మెజారిటీతో గెలిచానంటే దానికి కారణం కార్యకర్తలు పడ్డ కష్టమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వాళ్లకు టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా. అంతెందుకు జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి ఒకప్పుడు నాకు వ్యతిరేకంగా పనిచేశారు. కానీ విద్యార్థి దశ నుండే ఆయన కమిట్ మెంట్ ఏమిటో నాకు తెలిసి. అందుకే అధ్యక్ష పదవి ఇచ్చినం. దయచేసి ఇట్లాంటి వాటిని మీడియా కూడా ప్రోత్సహించొద్దని కోరుతున్నానని తెలిపారు.

# సైబర్ మోసాలపై ఎస్‌బీఐ రాష్ట్రవ్యాప్త అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్, జులై 17 (నినాదం):** ఎస్‌బిఐ, హైదరాబాద్ సర్కిల్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సైబర్ మోసాల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం విద్యా సంస్థలు, ఎన్‌జిఓలు, ప్రభుత్వ మరియు కార్పొరేట్ కార్యాలయాలు, మాల్స్, మెట్రో స్టేషన్లు, పార్కులు వంటి అనేక బహిరంగ ప్రదేశాలలో జరుగుతుంది.1 డిజిటల్ బెదిరింపులు మరియు ఆర్థిక భద్రత గురించి పౌరులకు అవగాహన కల్పించడమే దీని లక్ష్యం. ఈ కార్యక్రమం మరింత ప్రభావవంతంగా ఉండటానికి, ఎస్‌బిఐ తన కోఠిలోని లోకల్ హెడ్ ఆఫీస్ నుండి 2025 జూలై 17న మూడు మొబైల్ ప్రచార వ్యాన్‌లను ప్రారంభించింది. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్‌లు రవి కుమార్ వర్మ మరియు సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వ్యాన్‌లు తెలంగాణ అంతటా విస్తృతంగా పర్యటిస్తూ, సైబర్ మోసాలను గుర్తించడం మరియు నివారించడం గురించి విలువైన సమాచారాన్ని అందిస్తాయి. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణన్ మాట్లాడుతూ, డిజిటల్ ప్రపంచంలో వ్యక్తిగత అప్రమత్తత ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండటమే కాకుండా, వారి ఇళ్లలో మరియు సమాజాలలో అవగాహన కల్పించడంలో క్రియాశీల పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కొనసాగుతున్న కార్యకలాపాలు అవగాహనను పెంచడానికి మరియు మోసాలను నిరోధించడానికి బ్యాంక్ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయని వివరించింది. నిరంతర శ్రేష్ఠతకు గుర్తింపుగా, ఎస్‌బిఐ ఇటీవల గ్లోబల్ ఫైనాన్స్, న్యూయార్క్ ద్వారా ప్రపంచపు ఉత్తమ కన్స్యూమర్ బ్యాంక్ 2025గా సత్కరించబడిందనీ – ఇది తన కస్టమర్ల అచంచలమైన విశ్వాసానికి మరియు బ్యాంక్ యొక్క బ్యాంకింగ్ శ్రేష్ఠత పట్ల నిరంతర నిబద్ధతకు నిదర్శనమనీ బ్యాంకు తెలిపింది.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను ఆహ్వానించిన టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్టులు



**వైరా జూలై 17 (నినాదం న్యూస్) :** ఈనెల 24న వైరాలో శబరి గార్డెన్ లో జరిగే టి యు డబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను వైరా జర్నలిస్టులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున రావు , ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమండల విజయ్, నల్లమోతు శ్రీనివాసరావు సత్తేనపల్లి లక్ష్మాచారి,శ ,అక్కిశెట్టి రవితేజ, రేచర్ల నాగరాజు ప్రశాంత్ మహేష్ పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ యార్డ్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

- మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు



**ఖమ్మం జూలై 17(నినాదం):** ఖమ్మం నగరంలో ఉన్న రిటైల్ కూరగాయల మార్కెట్ యాడ్ ను సుంద్రీకరణంగా మార్చుటకు కృషి చేస్తానని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు అన్నారు. గురువారం స్థానిక కూరగాయల మార్కెట్ లో రిటైల్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు ఐ ఎన్ టి యు సి నగర ఉపాధ్యక్షులు ఎం.డి ఫజల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్య క్రమానికి ఐ ఎన్ టి యు సి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అధ్యక్షత వహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఉన్న రిటైల్ కూరగాయల మార్కెట్ కు జిల్లా వ్యాప్తంగా కొనుగోలుదారులు వస్తూ ఉంటారని అన్నారు. అందర్నీ దృష్టిలో ఉంచుకొని ఈ మార్కెట్ యార్డ్ లో సమస్యలను పరిష్కారాన్ని కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ , ,తల్లాడ రమేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి , కమర్తపు మురళి, అష్రీఫ్ మొహమూద్ కార్పొరేటర్ రాపర్తి శరత్ , బాణాల లక్ష్మణ్ , ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ ,వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ ఆంజనే యులు , మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు వచ్చిన ముఖ్య అతిథులకు గజమాలతో సన్మానం చేసి ఘనంగా సత్కరించినారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆగస్టు 5నుంచి రాజీవ్ గాంధీ మెమోరియల్ టోర్నమెంట్



**ఖమ్మం జూలై 17(నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే బాలురలకు క్రికెట్ క్రీడపై ఆసక్తిని పెంపొందింప చేసేందుకు ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ సారధ్యంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ టోర్నమెంట్ పేరుతో ఆగస్టు 5వ తేదీ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, నిరంజన్, ప్రసాద్, శ్రీనులు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ మెమరీ యల్ ట్రోఫీను అండర్ 12, అండర్ 14, అండర్ 16 కేటగిరీలలో టోర్నమెం ట్లను ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణ కోసం తీర్మానం చేసినట్లు వారు వెల్లడించారు.. ఖమ్మంలో అండర్ 12 కేటగిరి, కొత్తగూడెంలో అండర్ 14, కల్లూరులో అండర్ 16 విభాగాలలో క్రీడాపోటీల నిర్వహణ వుంటుందని తెలిపారు. అండర్ 14 విభాగానికి నిరంజన్ 9182800880, అండర్ 16 ఇమ్రాన్, 9701633374, ఖమ్మం వీరేందర్ సిద్దు 9550072331, శ్రీనివాస్ 9959824933 నంబర్లకు ఆసక్తి గలవారు సంప్రదించాలని వారు కోరారు. ఆధార్ కార్డ్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. టోర్నమెంట్ తీర్మాన సమావేశంలో ముఖ్య అతిథులు ఆర్టిఏ డైరెక్టర్ వెంకన్న,, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి, రాజీవ్ గాంధీ ట్రోఫీ కన్వీనర్లు అన్ని మండలాల కన్వీనర్లు, 14 మంది ఇన్చార్జిలు తదితరులు పాల్గొ నగా సాయి నిరంజన్, శ్రీనివాస్, ప్రసాద్, ఇమ్రాన్, శ్రీకాంత్ కిషన్ సుభద్ర, సురేందర్, నరేందర్, మొయినుద్దీన్, వీరేందర్ నసీమా,సంధ్య, రాగిని, యువజన కాంగ్రెస్ నాయ కులు, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు..

# ఊర వాగు కల్వర్టుకు నిధులు మంజూరు చేయండి

ఐటీడీఏ పీవో రాహుల్‌కు సమస్యలపై విన్నపం

మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి



**ఆళ్లపల్లి జూలై 17 (నినాదం) :** మండల కేంద్రంలోని అభివృద్ధికి నోచుకోని రాయి గూడెం గ్రామంలోని ఊర వాగు వద్ద కల్వర్టు, అంగన్వాడి కేంద్రం, తాగునీటి సౌకర్యం విద్యుత్ సరఫరా, మండల కేంద్రం నుండి రాయి గూడెం గ్రామానికి రహదారికి నిధులు మంజూరు పై గురువారం ఆళ్లపల్లి మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. తక్షణమే వారు స్పందించి ఏటిడిఓ రాధమ్మ, ఇల్లందు డీఇ ఇంజనీర్ డిపార్ట్మెంట్ తో వారు చరవానిలో మాట్లాడి 15 రోజుల్లో ఆ యొక్క గ్రామంలోని సమస్యలను తెలుసుకొని ఇంక్వైరు రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం ఎంపీపీ మంజు భార్గవి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా శక్తికి రుజువు.. ఎమ్మెల్యే రాఘమయి గెలుపు

అర్హులందరికీ రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం

5 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ

ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ చేయూత

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**సత్తుపల్లి, జూలై 17 (నినాదం) :** మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితితో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సత్తుపల్లి లోని రాణి ఈవెంట్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, కదం తొక్కి, పెద్దఎత్తున మహిళలు సంబరాలకు వచ్చారని, అందరి దీవెనలు, ఆశీస్సులతో ఇందిరమ్మ ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆరా కొరా మంచి పనులను కొనసాగిస్తూ, ప్రజల కోరికలు తీరుస్తూ, ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పొందిన ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళల కోసం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు. పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడాలని, రాజీవ్ ఆరోగ్య శ్రీ లబ్దిని 10 లక్షలకు పెంచామని మంత్రి అన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ ద్వాక్రా గ్రూపుల నిర్మాణం గత ఇందిరమ్మ హయాంలోనే జరిగిందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు. ఒకప్పుడు ఆడవారు ఇంటికే పరిమితమయ్యేవారని, రాను రాను గత అంధకారం నుండి ఇప్పుడు వెలుగు లోకి వచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల మంది మహిళా సభ్యులు మహిళా గ్రూపుల్లో ఉండగా, కోటి మందికి చేర్చి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ముందుకు వెళుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సత్తుపల్లి నియోజకవర్గంలో 2200 క్రొత్త రేషన్ కార్డులు, 12 వేలకు పైగా రేషన్ కార్డుల్లో క్రొత్త సభ్యుల చేర్పు, కార్డులో ప్రతి సభ్యునికి 6 కిలోల సన్నబియ్యం, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు కనీస మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, సత్తుపల్లి కి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 15-19 సంవత్సరాల వయస్సు, 65 సంవత్సరాలు దాటిన, దివ్యాంగులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. మహిళలు ముందుకు వస్తే ఎక్కని ఎత్తు లేదని, అందుకొని అవకాశం లేదని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో తయారుచేసిన వస్తువుల అమ్మకానికి ఇందిరా మహిళ శక్తి భవనం కావాలని మంత్రి పొంగిలేటికి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన మంత్రి త్వరలోనే భావన శంకుస్థాపనకు వస్తానని అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని ఆర్డీవోని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు అశ్విని మాట్లాడుతూ తాను డబల్ బెడ్ రూమ్ కు అన్ని అర్హతలు కల్గివున్నానని, గత ప్రభుత్వంలో ఎన్నో సార్లు జాబితా లో మొదటగా తన పేరు వచ్చిన, తుది జాబితాలో తన పేరు ఉండేది కాదని అన్నారు. స్వంత ఇల్లు లేక, కిరాయి ఇంట్లో, కొద్దిపాటి సంపాదనతో ఎన్నో ఇబ్బందులు పడ్డానని అన్నారు. మరో లబ్దిదారు మర్లపాడు గ్రామం నుండి కుమారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘ సభ్యులకు భీమా, ప్రమాద భీమా కల్పించిందని తెలిపారు. ఇంతకుముందు తన దగ్గర ఏమీ లేవని, ఇప్పుడు ఇద్దరమ్మాయిలను బాగా చదివించి, పెళ్లిళ్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, జయశ్రీ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలత, కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్ గౌడ్, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సత్తుపల్లి నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, కల్లూరు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్లు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్‌కు కాలుష్యరహిత సమాజాన్ని నిర్మిద్దాం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై17 (నినాదం) :** అటవీశాఖ అధికారులు సారంగాపూర్ అర్బన్ పార్కులో నిర్వహించిన 76వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణం అంటేనే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవజంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్న ప్రకృతి అని అన్నారు. మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత అవశ్యకం అని అటువంటి పర్యావరణం మొత్తం నేడు కాలుష్యం అవుతుందని అన్నారు. హిందూ సంస్కృతి ప్రకారం సౌర శక్తిని సూర్యదేవునిగా, జలాన్ని గంగాదేవిగా కొలుస్తూ చెట్లను కూడా పూజించే సంస్కృతి మన భారతదేశంలోనే ఉందని ఔషధ గుణం ఉన్న చెట్లు అరటి, రావి, తులసి, మర్రి, మామిడి, వేప వంటి చెట్లు పెరట్లో పెట్టుకొని పూజించేవాళ్ళం అని కానీ నేడు వాటిని పూజించడా నికి గుడికి వెళ్ళసిన పరిస్థితి ఉందని అన్నారు. అడవులను కాపాడుకోవలిసిన బాధ్యత, చెట్లను పెంచే బాధ్యత ప్రతి పౌరు డు తీసుకున్న రోజే మనం ఈ కాలుష్యాన్ని నివారించి పర్యావర ణాన్ని కాపాడుకోగాలుగుతామని బావి తరాలకు కాలుష్యం రహిత సమాజాన్ని అందించగలుగుతాం అన్నారు. ఈ 76వ వన మహోత్సవం సందర్భంగా అందరం ఒక ప్రతిజ్ఞ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాటి సంరక్షనను ఒక ఉద్యమంల చేపట్టి పర్యావరణాన్ని కాపాడలని పిలుపునిచ్చారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లు వృక్షో రక్షతి రక్షిత : అంటే వృక్షన్ని మనము కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడుతాయని తెలియజేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎఫ్ వో సుధాకర్, ఎఫ్ఆర్ వో సంజయ్, ఎఫ్ఆర్ వో రవిమోహన్ ,ఎఫ్ఆర్ వో రాధికా , గ్రీన్ జనార్ధన్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పుట్ట వీరేందర్, ఆనంద్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసిన బీఎల్‌పీ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 17 (నినాదం) :** ఎడపల్లి మండలం జన్కంపేట్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకోని నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ని గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సబ్బని లత మాట్లాడుతూ జన్కంపేట్ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకోని నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. వెంటనే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎడపల్లి తహసిల్దార్ కు ఫోన్ చేసి జన్కంపేట్ గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం పరిశీలించి ఇళ్ల నిర్మాణం కోసం సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# విప్పలమడకలో దొంగల హల్ చల్

బీరువా తాళాలు పలగొట్టి నగదు, బంగారం అపహరణ



**వైరా జూలై 17 (నినాదం) :** వైరా మండలం విప్పలమ డక గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. గ్రామంలో ఓ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడి సుమారు 3.5 లక్షల రూపాయల సొత్తు అపహరణకు గురైనట్లు సమాచారం. దొంగతనం విషయాన్ని తెలుసుకున్న వైరా పోలీసులు విప్పలమడక గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు అనుకొని ఉన్న యడ్లపల్లి మంగయ్య ఇంటికి చేరుకున్నారు. బుధవారం రాత్రి యడ్లపల్లి మంగయ్య అతని భార్య ఇంటి తలుపులకు గడియలు పెట్టి ఇంటి ముందు ఉన్న వరండాలో పడుకున్నారు. అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వారు ఇంటి వెనక ప్రహరీ గోడకు అనుకుని ఉన్న పెండదిబ్బ పైనుంచి ఆ ప్రహరీ గోడను దూకి ఇంట్లోకి ప్రవేశించారు. వెనక ఉన్న తలుపును తెరిచిన దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు. బీరువాను తెరిచి బీరువా లాకర్ లోని సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలను, రూ. 65 వేల నగదను అపహ రించారు. గురువారం ఉదయం 5 గంటలకు నిద్ర లేచిన మంగయ్య భార్య తన ఇంట్లో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. వెంటనే ఖమ్మంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా పనిచేస్తున్న తన కుమారుడు యడ్లపల్లి పుల్లారావుకు చోరీ జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులు వివరించారు. పుల్లారావు ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న వైరా పోలీసులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. వైరా పోలీసులు చోరీ జరిగిన విషయాన్ని క్లూస్ టీమ్ కి సమాచారం అందించారు. క్లూస్ టీం సభ్యులు విచారణ ప్రారంభించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడండి

గవర్నర్‌ని కోరిన పంచరెడ్డి చరణ్




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 17 (నినాదం) :** తెలంగాణ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో భాగంగా తెలంగాణ విశ్వవిద్యాల యానికి విచ్చేసిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని విశ్వవిద్యాల య పూర్వ విద్యార్థుల అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ కలిసి విశ్వవిద్యా లయం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తెలంగాణలో మూడవ పెద్ద యూనివర్సిటీగా విశ్వవిద్యాలయం ఉందని విశ్వవిద్యాలానికి ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాల అత్యవసరమని ప్రభుత్వం కూడా విశ్వవిద్యాల యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడానికి సుముఖంగా ఉందని తమరు ప్రత్యేక చొరవ తీసుకొని విశ్వవిద్యాలయంలో త్వరిత గతిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే స్పోర్ట్స్ కళాశాల,నూతన బాలికల వసతిగృహం తోపాటు సారంగా పూర్ లోని బిఈడి కళాశాలను ఇక్కడికి తీసుకురావడంతో పాటు విశ్వవిద్యా లయంలో నూతన కోర్సులను ప్రవేశపెట్టే విధంగా కృషి చేయాలని వారు గవర్నర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీకాంత్ ,ఎన్ ఎస్ యు ఐ నాయకులు దత్తాత్రి ,అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి



**గుండాల, జూలై 17 (నినాదం):** ఇల్లందులో జూలై 19 న నిర్వహించ తలపెట్టిన అరుణోదయ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం అల్లూరి సీతారామరాజు సెంటర్లో గురువారం పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం అరుణోదయ జిల్లా నాయకులు జనగాం వాసు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం కాళ్లకు గజ్జ కట్టి, భుజాన డప్పు పెట్టుకొని, చేతుల కర్ర పట్టుకుని కొట్టి పాడిన పాటలు నేటికీ వినిపిస్తూనే ఉన్నాయని, పాటతోనే ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తున్నాయని మరొకసారి గుర్తుచేస్తూ, ఉద్యమాల గడ్డ ఇల్లందు గడ్డమీద అరుణోదయ రాష్ట్ర సదస్సును నిర్వహించుకుంటున్నందుకు అరుణోదయ రాష్ట్ర కమిటీకి ప్రత్యేక విప్లవ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సదస్సుతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుకొని ఆటపాట, సాంస్కృతిక కళారూపాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పాత నీరు పోయి కొత్త నీరు అనే చందంగా నేటి యువతరం గళమెత్తాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బచ్చల సారయ్య, మల్యాల మలేష్, ఢిల్లీ ముతేష్, తప్పెట్ల సారయ్య, బుర్ర విక్రమ్, తప్పెట్ల రాములు, ఏర్ప జంపయ్య, పీడీఎస్యూ జిల్లా నాయకులు ఏర్ప రాజేష్ ఏర్ప రాజేంద్ర ప్రసాద్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# వన సమారాధన.. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**ఆళ్లపల్లి, జూలై17 (నినాదం) :** మండల కేంద్రంలోని రైతులు స్థానికంగా ఉన్న కిన్నెరసాని వాగుకు వెల్లి సాముహిక వన సమారాధన చేసి వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు ఈ సంవత్సరం వర్షాలు లేక దిగులు చెందుతున్న రైతులు విరివిగా వర్షాలు కురవాలని వనదేవతలకు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ వేడుకలను కుల మతాలకతీతంగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... సమృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు పండాలని వన మహోత్సవం తిరుణాల జరుపుకుంటూ వస్తున్నామని ఈ తిరణాలకు వచ్చి గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించి పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తే వరుణదేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని నమ్మకం ఈ క్రమంలోనే పంటచేలు బీడు పడుతున్న నేపథ్యంలో వనదేవతకు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరపటం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే మండల కేంద్రంలోని బొడ్రాయికి 108 బిందెల నీటితో అభిషేకం చేయడం జరిగిందని అందుకు వానదేవుడు కరుణించి కొద్దిపాటి వర్షం కురవడం జరిగిందని అదేవిధంగా విరివిగా వర్షాలు కురవాలని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో 24న జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

టీయూడబ్ల్యూ జే ఐజేయు జర్నలిస్టులు ప్రదర్శన




**వైరా, జూలై17 (నినాదం) :** ఈనెల 24న వైరాలో అయ్యప్ప స్వామి ఆలయం సమీ పంలో ఉన్న శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు మహాసభను జయప్రదం చేయాలంటూ వైరాలో స్థానిక రింగ్ రోడ్ నుండి పాత సెంటర్ వరకు ,అక్కడ నుండి మరల రింగ్ రోడ్డు వరకు జర్నలిస్టులు ప్రదర్శన నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టి యు డబ్ల్యూజే ఐజేయు ఎప్పుడు ముందుంటుందని జర్నలిస్టుల ఐక్యతను చాటిచెబుతుందని పలువురు జర్నలిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, మోట పోతుల బాబురావు,పులి కృష్ణార్జునరావు, విజయ్, ఎక్కిరాల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, మెరుగు కృష్ణ ,గద్వాల్ రవీందర్, నల్లమోతు శ్రీనివాసరావు, సూతకాని శ్రీకాంత్, అత్తహుల్ల ,రేచర్ల నాగరాజు, అక్కిశేటి రవితేజ, సత్తెనపల్లి లక్ష్మాచారి, ధర్మపురి రవితేజ, ప్రశాంత్(చేరి)మోదుగు వినోద్, గొల్లమండల బాబు, దేవ బత్తిని సీతారాములు, పమ్మీ రాజు,

# హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు

**ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు**

**రాయలసీమకు నీరివ్వడమే మా లక్ష్యం**

**సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని**

**ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా**

**గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు**


**మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు**



**కర్నూలు,జూలై17(నినాదం):** రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశు వులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది. శ్రీశైలం నుంచి ఎస్ఆర్బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు- నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీ-న్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా జలవనరులశాఖ ఏర్పాటు- చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్ మెంట్, ఆయకట్టు-, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఈ సందర్భంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. వేరే వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని పయ్యావుల కేశవ్ విమర్శించారు.

## తిరుమలలో చిరుతల సంచారం

**భయాందోళనలో శ్రీవారి భక్తులు**



**తిరుమల,జూల్కై17(నినాదం):** గత కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు సంచారం భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గత కొంతకాలంగా పలు ప్రాంతాల్లో చిరుత పులులు నడకదారులకు దగ్గరలోనే కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు- చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు- కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది. రోడ్డుపక్కనే ఉన్న చిరుత పులిని చూసిన భక్తులంతా భయంతో పరుగులు పెట్టారు. పలువురు భక్తులు తమ సెల్ఫోన్లలో చిరుత పులిని వీడియో తీశారు. పలువురు భక్తులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. దాంతో వారు అక్కడికి చేరుకొని చిరుత కోసం గాలిస్తున్నారు. చిరుత సంచారం అక్కడ ఉన్న సీసీకెమెరాల్లో రికార్డయినట్లు- తెలుస్తున్నది. చిరుత సంచారం నేపథ్యంలో నడకదారి భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు తక్షణం స్పందించి చిరుతను బంధించాలని కోరుతున్నారు. చిరుతలు అటవీ ప్రాంతం నుంచి బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు టీటీడీ అధికారులను కోరుతున్నారు.

## ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య



**తిరుపతి, జూలై17(నినాదం):** జిల్లాలో ఘోర విషాద ఘటన వెలుగు చూసింది. ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిరది. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ పెద్ద హరిజనవాడలో ఓ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిరది. కుటుంబసభ్యులు నలుగురు ఒకేసారి బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వారంతా బావిలోకి దూకడాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే అప్పటికే నలుగురిలో ముగ్గురు మృత్యువాత పడ్డారు. తల్లి హేమలత, చిన్న పాప తేజశ్రీ మృతదేహాలను బయటకు తెచ్చారు స్థానికులు. తండ్రి గిరి కొనఊపిరితో ఉండగా 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పెద్ద కూతురు తనుశ్రీ మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఈ ఆత్మహత్యకు ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పాకాల పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇద్దరు సిఎంల భేటీలో తేలిందేమిటి ?

**బడాయి తప్ప పోలవరం,బనకచర్లపై చర్చలేవీ**

**గతేడాది కూడా ఇద్దరు సిఎంల భేటీతో ఒరిగిందేమిటి**

**చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**



**అమరావతి,జూలై17(నినాదం):** ఢల్లీలో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని చెప్పారు.. కొన్ని నిర్ణయాలు వస్తాయని అందరూ ఎదురు చూశారు.. కానీ ఈ సమావేశంలో అసలు ఏ ధమైన చర్చ జరగలేదు అని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. సీఎంల సమావేశంలో బనకచర్లపై అసలు ప్రస్తావనే లేదు.. వాళ్ళ పత్రికల్లోనే ఏపీలో ఒక రకంగా, తెలంగాణలో మరో రకంగా వచ్చింది.. చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడి బయటకు వచ్చాక ఉభయ రాష్ట్రాలు నాకు సమానమే అని ఒక స్టేట్మెంట్ ఇచ్చారు.. ఇరిగేషన్ మంత్రి రామానాయుడు కార్యాచరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు.. వాళ్ళ మాటలు వింటుంటే సీఎం చంద్రబాబు మోసపు మాటలు చెబుతున్నారని అనకతప్పదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది 7- 7- 24న ప్రగతి భవన్ లో సమావేశమయ్యారు.. విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీ అయ్యామన్నారు.. త్వరలో కమిటీ- వేసి తేల్చేస్తామన్నారు.. ఇప్పటికి ఏడాది దాటింది.. వీరేరు సాధించింది ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఇక, నీళ్లను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామల చేద్దామన్న ఆలోచన చంద్రబాబు లేదని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులు తప్ప వీరేరు చేసిందేవీరీ లేదు.. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకు వెళ్లాలంటే 42 లెవెల్ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది.. ఇవాళ దాన్ని 41.15 కే చంద్రబాబు అంగీకరించారు.. ఇప్పుడు పోలవరం, బనకచర్లకి 42 నుంచి నీళ్లు ఎలా తీసుకువెళతారు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2027 వరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.. అక్కడ పనులు మాత్రం ముందుకు వెళ్ళడం లేదు.. డయాఫ్రమ్ వాల్ చాలా ప్రధానమైంది.. 0.65 వెడల్పుతో వేయాల్సిన డయాఫ్రమ్ వాల్ 0.9 వెడల్పు లో వేస్తున్నారు.. ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రవర్తన సరినది కాదు.. ఆయనకు పోలవరం వీరీద అసలు ఇం-ట్రెస్ట్ లేదు.. ఆయన దృష్టి మొత్తం మొబల్జేషన్ ఫండ్ వీరీదే ఉందని మాజీ మంత్రి రాంబాబు ఆరోపించారు. ఎల్లో వీరీడియా, చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. పోలవరం, బనకచర్ల వీరీదనే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశమంటూ ఎల్లో వీరీడియా చాలా రోజులుగా హడావుడి చేశాయి.. తీరా చూస్తే అసలు దీనివీరీద చర్చే జరగలేదని అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో వీరీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయాలని ఇలాంటి పనులు చేస్తున్నారు చంద్రబాబూ? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు శాలువాలు కప్పి బయటకు వచ్చారు. రెండు రాష్ట్రాలూ నాకు సమానమంటూ బడాయి మాటలు చెప్పి వచ్చేశారు. మంత్రి రామానాయుడు మాత్రం కమిటీ- వేస్తున్నట్టు- చెప్పి మళ్లీ మోసం చేయాలని చూశారు. విభజన సమస్యల పరిష్కారం కోసం అంటూ గతంలో ఇద్దరు సీఎంలు కలిశారు. ఆ రోజు కూడా తెగ బడాయి మాటలు చెప్పారు. తీరా చూస్తే ఏవీరీ జరగలేదు. కానీ వారి ఎల్లో వీరీడియా మాత్రం ఆహాఓహో అంటూ జాకీలు లేపింది. రాయలసీమకు నీరు అందించే ఆలోచనే చంద్రబాబు కు లేదు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతకాలంలో రాయలసీమ కోసం ఒక్క పన్కెనా ఎందుకు చేయలేదు?. పోలవరంలో 42 వీరీటర్ల ఎత్తు ఉంటేనే బనకచర్లకు నీరు తీసుకెళ్లటానికి వీలవుతుంది. కానీ పోలవరాన్ని 41 వీరీటర్ల ఎత్తుకే ఆపేస్తే ఇక బనకచర్ల ఎలా సాధ్యం?. 2027కు పోలవరాన్ని పూర్తి చేస్తామని చంద్రబాబు చెప్పారు. కానీ ఆ స్థాయిలో పనులు జరగటం లేదని ఎల్లో వీరీడియానే రాసింది. దయాఫ్రం వాల్ నిర్మాణం1.6 వీరీటర్ల వెడల్పుతో వేయాల్సి ఉండగా కేవలం 0.9 వీరీటర్లకే వేస్తున్నారు. ఇది పోలవరం ప్రాజెక్టుకే అత్యంత ప్రమాదకరం. ప్రాజెక్టు నిర్మాణ సంస్థతో కుమ్మక్కై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారు. సీడబ్ల్యూసీ, పోలవరం అథారిటీ- వారు బనకచర్లకు అనుమతులు లేవని తేల్చిచెప్పింది. ఇది చంద్రబాబుకు సిగ్గుచేటు- కాదా?అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు నీరు వదలటానికి చంద్రబాబు వెళ్లటం ఏంటి?. మంత్రులో, అధికారులే చేసే చేసే పనిని చంద్రబాబు చేయటం సిగ్గుచేటు-. హంద్రీనీవా కొత్త ప్రాజెక్టు కాదు. పోలవరం, అమరావతి విషయాలలో చంద్రబాబు దుర్మార్గపు పనులు చేస్తున్నారు. రాయలసీమకు చంద్రబాబు ఏనాడూ ఏవీరీ చేయలేదు. తప్పు ఒప్పో చూడకుండా పోలీసులు ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు.

## ఫ్యాక్షన్‌తో సర్వస్వం కోల్పోయిన కుటుంబం

**-వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన మంత్రి లోకేశ్**

**అమరావతి, జూలై 17(నినాదం):** ఫ్యాక్షన్ బారిన పడి సర్వం కోల్పోయిన కుటుంబానికి విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. రాయలసీమలో బోయ నరసింహులు కుటుంబం ఫ్యాక్షన్ భూతానికి బలి అయ్యింది. ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురు కిరాతకంగా హత్యకు గురయ్యారు. ఈ క్రమంలో బోయ నరసింహులు కుటుంబాన్ని మంత్రి లోకేష్.. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాయలసీమలో ఫ్యాక్షన్ బారిన పడి నష్టపోయిన కుటు-ంబాలను ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు మంత్రి. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీ-డీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారి కాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటు-ంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటు-ంబ సభ్యులను మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. బాలుడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటు-ంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల మంత్రి నారా లోకేష్కు బోయ నరసింహులు కుటు-ంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమిపై బురదజల్లడమే జగన్ పని

**గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు**

**జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**



**విజయవాడ,జూలై17(నినాదం):** కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి ఆరోపించారు. గతంలో చేసిన అకృత్యాలను మరచి అదేపనిగా జగన్, ఆయన అనుయాయులు విమర్శలు చేస్తున్నారని అనిత మండిపడ్డారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకూతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు- మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యాలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు.. వైసీపీ వాళ్లు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు- అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

## మచిలీపట్టణంలో ఉద్రిక్తత

**టిడిపి,వైకాపానేతల బాహాబాహీ**

**మచిలీపట్టణం,జూలై17(నినాదం):** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో.. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, శ్రేణులు నిరసనలకు పిలుపునిచ్చారు. పేర్ని నాని వ్యాఖ్యలను నిరసిస్తూ నిన్న ఆయన నివాసానికి సమీపంలో తెలుగు దేశం పార్టీ మహిళ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో చీపుళ్లతో పేర్ని కిట్టు-ను కొట్టారు. ఇక, నిన్న టీ-డీపీ ఆందోళనకు నిరసనగా నేడు వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంత్రి కొల్లు రవీంద్ర నివాసరం దగ్గర నిరసన చేపట్టారు. మంత్రి ఇంటి దగ్గర కొల్లు చిత్రపటాన్ని వైసీపీ మహిళ విభాగం నేతలు చీపుళ్లతో కొట్టారు. దీనికి కౌంటర్ గా వైసీపీ నిరసనపై టీ-డీపీ మహిళా నేతలు రామానాయుడు పేట సెంటర్లో పేర్ని నాని దిష్టిబొమ్మ తగలబెట్టారు. దీంతో మచిలీపట్నంలో రాజకీయం వేడెక్కింది. పేర్ని నాని ఇంటి దగ్గర పోలీసులను భారీగా ఏర్పాటు- చేశారు.

### ప్రజలను మోసం చేస్తున్నకూటమి నేతలు: బొత్స



**ఏలూరు,జూలై17(నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ ఆరోపించారు. తాట తీస్తాం, తోలు తీస్తాం, మక్కెలు ఇరగగొడతాం అంటారు.. మీరు ఎవరి మక్కెలు ఇరగగొడతారు? అని ప్రశ్నించారు. మేము అంత ఖాళీగా కూర్చొన్నామా? అంత చేతకాని వాళ్లమా? మాకేం రాదా? అని బొత్సా ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించిన మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక, మేము ప్రజాస్వామ్యాన్ని నమ్మేవాళ్లం, చట్టం మీద గౌరవం ఉన్న వాళ్లం అని బొత్సా అన్నారు. మీలాగ వచ్చి చట్టాలతో చీట్ చెయ్యాలని చూస్తే ఊరుకోం అని హెచ్చరించారు. రైతులు, మహిళలంటే గౌరవంతో ముందుకెళ్లేదే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు.

### బాబు అధ్యక్షతన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

**అమరావతి,జూలై17(నినాదం):** ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, టీ-జీ భరత్, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తదితరులు హాజరయ్యారు. ఐటీ-, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాల్లోని వివిధ పరిశ్రమలకు భూ కేటాయింపులు, అనుమతులపై ఈ సమావేశంలో చర్చించినట్లు- సమాచారం.

### అసభ్య పదజాలంతో దూషిస్తున్న ఎమ్మెల్యే


**-గాలి భాను ప్రకాశ్‌పై మాజీమంత్రి రోజా ఫిర్యాదు**



**చిత్తూరు,జూలై17(నినాదం):** చిత్తూరు జిల్లా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పై స్థానిక పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి ఆర్కే రోజా ఫిర్యాదు చేసారు. తనపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, అగౌరవంగా మాట్లాడిన ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ.. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఒక్క అభివృద్ధి పని చేయాలేదు.. గెలిచినప్పటి నుంచి నగరి ప్రజలకు ఆయన కనిపించలేదు అని మండిపడ్డారు. , ఇసుక అక్రమ రవాణాలో ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లను అరెస్టు చేయడం దారుణం అన్నారు. అక్రమ కేసులు పెట్టి మా నేతలను రిమాండ్ కు పంపుతున్నారు.. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అని ఆరోపించారు.. కేసులు ఎలా పెట్టాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని మాజీ మంత్రి రోజా ఎద్దేవా చేశారు. ఇక, రాజంపేట నుంచి తిరుపతి మీదుగా వచ్చి నగరి మీదుగా ఇసుక చెన్నైకి వెళ్తుందని మాజీమంత్రి రోజా ఆరోపించారు. టిప్పర్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు.. లెక్కల్లో తేడా వస్తే పోలీసులు అరెస్టు చేశారు.. సుప్రీంకోర్టు, హైకోర్టు సోషల్ మీడియా పోస్టులపై ఏం చెప్పిందో పోలీసులకు తెలియదా అని ప్రశ్నించింది. ఎమ్మెల్యే అనుచరులు ఈ ఇసుక దందా చేస్తే.. మా వైసీపీ కౌన్సిలర్లకు సంబంధం ఉందని పోలీసులు అబద్దాలు చెబుతున్నారు.. వైసీపీ నేతలు ఇసుక దందా చేసి డబ్బులు సంపాదిస్తుంటే చంద్రబాబు, లోకేష్ వదిలేస్తారా అని అడిగింది. మూడు జిల్లాలు దాటి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే, అధికారులు ఏం చేస్తున్నారని వైసీపీ నేత రోజా విమర్శించారు.

## మాజీమంత్రి పేర్నినానికి హైకోర్టులో ఎదురుదెబ్బ


**-అరెస్ట్ చేయకుండా వేసిన కేసు తోసిపుచ్చిన కోర్టు**



**అమరావతి,జూలై17(నినాదం):** వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కృష్ణా జిల్లా పామర్రు పోలీస్స్టేషన్లో నమోదైన కేసులో తొందరపాటు- చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని హైకోర్టును ఆయన అభ్యర్థించగా.. ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పిటిషన్పై తదుపరి విచారణను జులై 22కి వాయిదా వేసింది. ఈ నెల 8న పామర్రులోని ఆరేపల్లి కల్యాణ మండపంలో వైకాపా విస్తృతస్థాయి సమావేశంలో నాని మాట్లాడుతూ వైకాపా శ్రేణులను 'రప్పా.. రప్పా' అంటూ రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. ఇవి తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణలను పెంచేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని తెదేపా సీనియర్ నాయకుడు చాట్ల రమేష్, ఇతర నేతలు పామర్రు సీఐ సుభాకర్కు ఫిర్యాదు చేశారు. కార్యకర్తలను ఆ విధంగా ప్రేరేపించిన పేర్ని నాని, అనిల్కుమార్, వైకాపా నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, పెయ్యల రాజు, బాలవెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, కల్యాణ మండప నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో పేర్ని నాని హైకోర్టును ఆశ్రయించగా.. అతడి అభ్యర్థనను న్యాయస్థానం తోసి పుచ్చింది.

## అత్యుత్తమ వైద్యసేవా సంస్థగా స్విమ్స్

**-ఏటా 146 కోట్లు అందిస్తున్న టిటిడి: చైర్మన్**



**తిరుపతి,జూలై17(నినాదం):** తిరుపతి లోని స్విమ్స్ ఆసుపత్రిని అత్యుత్తమ వైద్యసేవా సంస్థగా తీర్చిదిద్దు తామని టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్విమ్స్ను ఎన్టీఆర్ ప్రారంభించారని బీఆర్ నాయుడు గుర్తుచేశారు.స్విమ్స్కు అవసరమైన సదుపాలను తితిదే కల్పిస్తుందని.. ఏటా రూ.146 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. స్విమ్స్లోని పద్మావతి వైద్యకళాశాలకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వైద్యపరికరాలను అందజేసింది. రూ.22 కోట్ల విలువైన అత్యాధునిక ఎంఆర్ఐ స్కానర్, 4డీ సీటీ- సిమ్యులేటర్ సిస్టంను విరాళంగా ఇచ్చింది. వీటిని గురువారం సాయంత్రం ఛైర్మన్ బీఆర్ నాయుడు, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్, ఐవోసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి.సతీశ్కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడారు. ఐవోసీఎల్ విరాళంగా అందించిన అధునాతన వైద్య పరికరాలతో ఏడాదికి 2.5లక్షల మందికి తక్కువ ఖర్చుతో ఎంఆర్ఐ, రేడియో థెరపీ సేవలను అందించవచ్చన్నారు. అనంతరం ఆర్వీ కుమార్ మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి స్విమ్స్ అభివృద్ధికి, పేదల వైద్యసేవలకు తమవంతు సహాయ సహకారాలు అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం స్విమ్స్ ఆడిటోరియంలో వైద్యులు, విద్యార్థులతో బీఆర్ నాయుడు సమావేశమయ్యారు.

## కేంద్రానికి బియ్యం సరఫరా

**నాణ్యతలో రాజీపడకుండా చూడాలి**

**మిల్లర్లకు సూచించిన మంత్రి నాదెండ్ల**

**విజయవాడ,జూలై17 (నినాదం):** కేంద్రానికి బియ్యం సరఫరాలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉండాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. కేంద్ర నిబంధనల ప్రకారం బ్రోకెన్ శాతం 10శాతం లోపు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా పక్రియలో ఆలస్యం జరగకుండా -టె-స్టింగ్, ప్యాకింగ్, ట్రాన్స్పోర్ట్ ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలోని సివిల్ సప్లయ్ భవనంలో రైస్ మిల్లర్లతో నాదెండ్ల మనోహర్ కీలక సమావేశం నిర్వహించారు. ఎఈఒకు సీఎంఆర్ 10 శాతం బ్రోకెన్ రైస్ సరఫరా చేయాల్సిన కీలక దశలో.. ఆంధ్రప్రదేశ్కు గోల్డెన్ ఛాన్స్ దక్కిందన్నారు. ఏపీలోని రైస్ మిల్లర్లు అలాగే, నాణ్యమైన బియ్యంతో పాటు- సమయానికి సరఫరా అనే రెండు అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది అని మంత్రి మనోహర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతమైంది.. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయింది.. ఇది కేంద్రానికి మంచి సిగ్నల్ అన్నారు. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల నుంచి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఈఒ సేకరించేందుకు సిద్ధమైంది.. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్తో పాటు- పంజాబ్, హర్యానా, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు ఉన్నాయి.. ఈ పోటీ-లో మనం నిలవాలంటే అందరి కంటే ముందు కదలాల్సిందేనన్నారు. నాణ్యమైన బియ్యంతో, సమయానికి సరఫరా చేయడంతో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ పేరు నిలబెట్టాల్సిందే అని మంత్రి నాదెండ్ల మనోహర్ తేల్చి చెప్పారు.

### హద్దుమీరుతున్న
# నేతల రాజకీయ భాష !

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్చా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జగన్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగుప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ముా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కెటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసురుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

ఎడిటోరియల్

# బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

### న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
**బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు**
**తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం**

**ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన**

**హైదరాబాద్,(నినాదం):** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోనే తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర




సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద

న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.


### వల్లభనేని వంశీకి షాక్
# ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి
### హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ,(నినాదం):** అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ క్రమంలో గన్నవరం వైసిపి నేత వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పై మరోసారి హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. విచారించిన సుప్రీంకోర్టు ముందస్తు



బెయిల్ పై తాజాగా విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటరు దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ- వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తా మని ఏపీ ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయ వాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో ఉన్న వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గన్నవరంలో టీ–డీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు– జైలులో ఉన్న వంశీ ఇటీ–వలే విడుదలయ్యారు. ఆయనపై నమోదైన కేసుల్లో కొన్నింటికి ముందుస్తు బెయిల్, మరికొన్ని కేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించడంతో ఈనెల 2న వంశీ విజయవాడ జైలు నుంచి బయటకు వచ్చారు.

### మనసును అదుపుతోనే విజయం సాధ్యం !
### (ఆధ్యాత్మిక చింతన)



**తిరుమల, (నినాదం):** మనిషి బలం, బలహీనత... రెండూ మనసే. మనిషిని దైవత్వానికి చేరువ చేసేది మనసే. రాక్షసుడిగా దిగజార్చేది మనసే. బలహీనమైన మనసు ప్రతి అల్ప విషయానికీ ఉద్విగ్న భరితమవుతుంది. ప్రశంసిస్తే ఆకాశంలో విహరిస్తుంది. విమర్శిస్తే పాతాళానికి కుంగిపోతుంది. తాళం చెవి ఎడమవైపు తిప్పితే గడియ పడుతుంది, కుడిపక్కకు తిప్పితే గడియ తెరుచుకుంటుంది. మనసూ ఎటు తిప్పితే అటు తిరుగుతుంది. భౌతిక సుఖాలకు వ్యతిరేకంగా తిప్పితే ఆధ్యాత్మికత వైపు తిరుగుతుంది. మనసులోని వ్యతిరేక భావనలను తొలగించి సానుకూలమైన ఆహ్లాదకరమైన ఆలోచనలతో నింపితే శారీరక రుగ్మతలూ దగ్గరకు రావు. నేటి శాస్త్రవేత్తలు కూడా చాలా రోగాలకు కారణం మనసే అని,మనసు హాయిగా ఉంచుకున్నవారికి రోగాలు దరిచేరవని ధృవీకరిస్తున్నారు.ధర్మబద్ధమైన కర్మలను నిష్కామంగా ఆచరిస్తూ బుద్ధికి మనసును అప్పజెప్పి జీవనయానాన్ని కొనసాగించాలి. ఎప్పటికప్పుడు ఆత్మావలోకనం చేసుకుంటూ మనసులో చెలరేగే ఆలోచనలు ప్రలోభాలు సంఘటనలను అవగాహన చేసుకుని, విచక్షణతో వాటి ప్రభావాన్ని కొద్దికొద్దిగా తగ్గించు కోవాలి. అప్పుడు కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు దారి తప్పకుండా ఉంటాయి.

# బీహార్‌లో నితీష్ ఉచిత వల
### 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్

**పాట్నా,జూలై17(నినాదం):** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు.



రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷–లాంట్లను ఏర్పాటు– చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ–ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు–ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷–లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు–వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు–లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ– సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# వినడమే జీవన సాఫల్యానికి మూల

### ప్రపంచ శ్రవణ దినోత్సవం

ప్రపంచ శ్రవణ దినోత్సవం అనే విశిష్ట దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 18వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. మన చుట్టూ ఉన్న శబ్దాల ప్రపంచాన్ని, శ్రవణ అనుభూతిని, మరియు శబ్దాల ద్వారా మన సంస్కృతుల, పరిసరాల పట్ల మన బంధాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ దినోత్సవం ఒక విలక్షణమైన వేదిక. శబ్దానికి సంబంధించిన చైతన్యాన్ని పెంపొందించడం, శ్రవణ సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శబ్ద కాలుష్యాన్ని అరికట్టే శబ్దాలను స్వాగతించడం, వాటిని శ్రద్ధగా విన గలాగడం, వాటి వెనుకనున్న ప్రకృతి, భావం, జీవితాన్ని అర్థం చేసుకోవాలి అనే సంకల్పంతో జరుపుకునే ఈ దినోత్సవం వినికిడి అనే ప్రక్రియను వ్యక్తిత్వ వికాసానికీ, పర్యావరణ పరిరక్షణకు, మానవ సంబంధాల మెరుగుదలకూ మార్గంగా చూపుతుంది. ఈ దినోత్సవాన్ని కెనడాకు చెందిన ప్రసిద్ధ స్వరకర్త, శబ్ద పర్యావరణ శాస్త్రవేత్త, రచయిత అయిన ఆర్. ముర్రే షేఫర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుతారు. శబ్ద భౌగోళిక శాస్త్రానికి పితామహుడిగా గుర్తింపు పొందిన షేఫర్ స్థాపించిన వరల్డ్ సౌండ్‌స్కేప్ ప్రాజెక్ట్ ద్వారా శబ్దాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలనే ఆలోచనకు బలమైన పునాదులు ఏర్పడ్డాయి. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం వినే సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శ్రవణ నైపుణ్యాలను ప్రజల్లో అభివృద్ధి చేయడం, శబ్ద పర్యావరణంపై అవగాహన పెంపొందించడం. వినడం అనేది కేవలం చెవుల ద్వారా శబ్దాలను గ్రహించడమే కాదు, అది మనసుతో కూడిన అవగాహన ప్రక్రియ. శ్రద్ధగా వినడం ద్వారా ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవచ్చు, గౌరవించవచ్చు. సంభాషణల్లో స్పష్టత, సంబంధాల్లో గాఢత, సమస్యల పరిష్కారంలో లోతైన అర్థం వినికిడి ద్వారానే సాధ్యమవుతుంది. వినడం ఒక జీవిత నైపుణ్యం, అది అభ్యాసంతో బలపడే సామర్థ్యం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు పదిహేను కోట్ల మందికి పైగా వ్యక్తులు శ్రవణ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలు శబ్ద కాలుష్యం వల్ల మరింత తీవ్రంగా మారుతున్నాయి. పరిశ్రమల శబ్దం, వాహనాల మోత, నగరాల్లో పెరిగిన శబ్ద స్థాయిలు, నిరంతరంగా వినిపించే హార్న్లు వంటివి మానవ శ్రవణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. శబ్ద కాలుష్యం వల్ల నిద్రలేమి, మానసిక ఆందోళన, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని అధ్యయనాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా రాత్రిపూట శబ్ద స్థాయి 40 డేసిబెల్స్ లోపు ఉండాలి. కానీ భారతదేశం లోని మెట్రో నగరాల్లో ఇది 65 నుండి 85 డెసిబెల్స్ వరకు నమోదవుతోంది. ఈ విషయం శ్రవణ పరిరక్షణకు ఎంత అప్రమత్తత అవసరమో తెలియజేస్తుంది.




ఈ నేపథ్యంలో ప్రపంచ శ్రవణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ దినోత్సవం సందర్భంగా అనేక దేశాలలో శ్రవణ కళలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. సౌండ్‌వాక్‌లు ద్వారా ప్రజలను తమ పరిసరాల శబ్దాల పట్ల శ్రద్ధగల వారుగా తయారు చేస్తారు. శ్రవణ కళా ప్రదర్శనలు, శాస్త్రీయ సెమినార్లు, వర్క్ షాపులు, సంగీత కచేరీలు వంటి కార్యాచరణలు వినే సంస్కృతిని అభివృద్ధి చేయడంలో తోడ్పడతాయి. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవానికి ఒక ప్రత్యేకమైన థీమ్‌ను నిర్ణయిస్తారు. 2023లో "భవిష్య శ్రవణం" అనే అంశంతో, 2024లో "దూరపు వినికిడి" అనే అంశంతో నిర్వహించారు. ఈ థీముల ప్రకారం కళాకారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకొస్తారు. శ్రవణాన్ని ఒక కళగా, విజ్ఞానంగా, జీవన విలువగా చూడటానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది.

ప్రపంచ శ్రవణ దినోత్సవం వినే సామర్థ్యానికి అంకితమైన ఒక సాంస్కృతిక ఉద్యమంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక రోజు జరుపుకునే కార్యక్రమం మాత్రమే కాదు, శ్రవణాన్ని ఒక జీవన విలువగా అభివృద్ధి చేసుకునే అవకాశం. ఈ దినాన్ని పురస్కరించుకొని మనమందరం ఒక్కసారి చుట్టూ ఉన్న ప్రకృతిని గమనించుదాం, మౌనాన్ని అలవర్చుకుందాం, శ్రద్ధగా వినే మనస్తత్వాన్ని మన జీవితాలలో నాటుదాం. వినడం ద్వారా అర్థం, అనుభూతి, అవగాహన పెరుగుతుంది. శ్రవణం ద్వారా మనిషి మౌనాన్ని అర్థం చేసుకుంటాడు. ఆ మౌనం లోనే ఉన్నది ప్రకృతి, శాంతి, జ్ఞానం. అందుకే వినే సామర్థ్యం మనకు అనుగ్రహం మాత్రమే కాదు, బాధ్యత కూడా. శ్రవణం మనిషి సంస్కృతికి మూలపునాది. దానిని గౌరవించాల్సిన సమయం ఇది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# తెలుగు చిత్రసీమ బామ్మ నిర్మలమ్మ

జూలై 18...నిర్మలమ్మ జయంతి

వృద్ధ పాత్రలలో జీవం పోసిన నిర్మలమ్మ తెలియని తెలుగు సినీ ప్రేక్షకులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో.. సినిమాల్లో ఆమెను చూడగానే మమతానురాగాలకు ప్రతిరూపమైన తల్లిగా, అమ్మమ్మగా, బామ్మగా, ఇంటికి పెద్ద దిక్కుగా, అందరికీ ఆత్మీయురాలిగా అనిపిస్తుంది. నిర్మలమైన, కరుణతో నిండిన స్త్రీమూర్తి ఆమెలో కనిపిస్తుంది. అలాంటి అరుదైన విశిష్టతను చేకూర్చుకున్న నటీమణి నిర్మలమ్మ. 1920, జూలై 18న గంగయ్య, కోటమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో జన్మించారు.

నిర్మల నటించిన తొలి నాటకం ప్రేమలీల', పద హారేళ్ల వయసులో నిర్మల అభిరుచికి తగ్గట్టుగా సక్కుబాయి' నాటకంలో నటించే అవకాశం వచ్చింది. తర్వాత పలు నాటకాల్లో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొంద గలిగింది. రంగస్థలం మీద కేవలం నటించడమే కాకుండా శాస్త్రీయ సంగీతాన్ని సైతం రాగయుక్తంగా ఆలపించేవారు. 'ఆకలి' నాటకంలో బిచ్చగత్తె పాత్రను సహజశైలిలో ధరించినందుకు తన కళ్లు చెమ్మగిల్లాయని ప్రముఖ హిందీ నటుడు పృథ్వీ, రాజ్ కపూర్ సభాముఖంగా ఆశీర్వదించడం మరిచి పోలేని మధురాను భూతిగా నిర్మల జ్ఞప్తికి తెచ్చుకునే వారు. అలాగే విశ్వనాథ సత్యనారాయణ 'వేయిపడగ' నాటకంలో గిరిజ పాత్ర అపూర్వంగా ధరించావని అభినందించారాయన.

రంగస్థలం నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్రంలోను, అనేక నాటకసంస్థల్లోను, సొంతంగా ఏర్పాటు చేసిన ఉదయిని అండ్ రాఘవ కేంద్రంద్వారా నిర్మల పలు నాటకాలను ప్రదర్శించారు. వాటిలో 'ఆకలి', 'ఆత్మవంచన', 'కరువు రోజులు 'చింతామణి', 'కన్యాశుల్కం', 'ఏకవీర', 'వేయిపడగలు' ఎన్నో ఉన్నాయి. రంగస్థలం మీద ఆకాశవాణి లోను ఆమెతో నటించిన వారిలో రామచంద్ర కాశ్యప్, కె.వి.ఎస్.కర్మ, రామన్న పంతులు, కె.విశ్వనాథ్, కె.వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులందరు ఉన్నారు. ఇక 1948లో జరిగింది. ప్రతిభ సంస్థ ఘంటసాల బల రామయ్య స్వీయ దర్శకత్వంలో 'నిర్మించిన 'గరుడ గర్వభంగం' చిత్రంతో ఆమె తొలి



సారి కెమెరా ముందు నిల్చున్నారు. అప్పుడు ఆ చిత్రానికి లభించిన పారితోషికం 500రూపాయలు. ఆమె తొలి చిత్రం నుంచి వెనుతిరిగింది లేనే లేదు. సినీనటి నిర్మలమ్మ తెలుగు చిత్రసీమలో బామ్మ పాత్రలకు ప్రాణం పోసిన సహజనటి. నిర్మలమ్మ వందలాది తెలుగు చిత్రాలలో నటించారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అనేక పాత్రలలో నటించిన ఆమె సహజ నటిగా గుర్తింపు పొందారు. నిర్మలమ్మ అసలు పేరు రాజమణి. 1920, జూలై 18న గంగయ్య, కోటమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా లోని మచిలీపట్నంలో జన్మించారు. చిన్ననాటి నుంచి నాటకాలంటే ఆమెకు ప్రాణం. ఆదే ఆమె సినీరంగ ప్రవేశానికి ద్వారాలు తెరిచింది. 1943లో తన పదహారేళ్ల వయసులో గరుడ గర్వభంగం సినిమాలో చెలికత్తె పాత్రలో తొలిసారి నటించారు. ఆ తరువాత సుమారు వెయ్యి సినిమాల్లో నటించారు. మూడు తరాలకు చెందిన నటులతో ఆమె నటించిన రికార్డు ఉంది. తన కన్నా పెద్దవారైన నాటి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, యస్వీ రంగారావు ల నుంచి నేటి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ వరకు ఎందరో హీరోలకు బామ్మగా, అమ్మగా నటించారు.

నిర్మలమ్మకు పంథొమ్మిదేళ్ళ వయసులో జీవీ కృష్ణారావుతో వివాహం జరిగింది. ఈయన ప్రొడక్షన్ మేనేజర్ గా పని చేసేవాడు. ఆమె దత్త పుత్రిక పేరు కవిత. అల్లుడు డి.యస్. ప్రసాద్.

కాకినాడలో కరువు రోజులు అనే నాటకం చూసిన అలనాటి బాలీవుడ్ నటుడు పృధ్వీరాజ్ కపూర్ నిర్మలమ్మను గొప్ప నటివవుతావని చెప్పాడు. ఈ సంఘటనను నిర్మలమ్మ చాలా సందర్భాల్లో గుర్తు చేసుకునేది.నిర్మలమ్మ ఆడపెత్తనంలో హీరోయిన్ గా చేయాల్సింది. కానీ అది కుదర్లేదు. తర్వాత ఆమె గరుడ గర్వభంగంలో హీరోయిన్ గా చేసింది కానీ అంతగా ప్రాచుర్యం పొందలేదు. కానీ ఆమెకు నటిగా పేరు తెచ్చింది మాత్రం మనుషులు మారాలి అనే చిత్రం. ఆ సినిమా శతదినోత్సవాలకు వెళ్ళిన హిందీ నటుడు ప్రాణ్. నువ్వు శోభన్ బాబుకే అమ్మ కాదు. భారత్ కీ మా! అని అన్నాడు. అప్పట్లో ఆయనతో నాలుగు ముక్కలు హిందీలో మాట్లాడలేక పోయానని ఆమె విచారిస్తుండేది. ఏక వీర నాటకంలో గిరిక పాత్రను వేసిన నిర్మలమ్మను చూసిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... "పిచ్చిమొద్దూ! నీలో ఇంత నటన ఉందని అనుకోలేదు" అంటే అమాయకంగా నవ్వేందట నిర్మలమ్మ.

శంకరాభరణం, యమగోల, పదహారేళ్ల వయసు, మావిచిగురు, గ్యాంగ్ లీడర్, శు భసంకల్పం, ఆపద్బాం ధవుడు, స్వాతిముత్యం తదితర చిత్రాల్లో వయసు మీద పడినా ఓపికతో నటించిన ఆమె అనంతరం ఆరోగ్య కారణాలతో నటన విరమించు కున్నారు. స్నేహం కోసం చిత్రం తరువాత ఆమె దాదాపు నటించటం మానేశారు. ఎస్వీ కృష్ణారెడ్డి బలవంతం మీద ఆమెను చివరి చిత్రం ప్రేమకు ఆహ్వానంలో నటించడానికి ఒప్పించాడు. మయూరి, సీతారామరాజు సినిమాలకు నంది అవార్డులను అందుకున్నారు.

"షూటింగ్ విరామ సమయంలో మమ్మల్ని తల్లిలా ఆదరించేది. అందకూ మేమందరం ఆమెను ఆప్యాయంగా నిర్మలమ్మ (నిర్మలంఅమ్మ) అని పిలుచుకునే వాళ్ళం". అని అక్కినేని నాగేశ్వరరావు తరుచుగా చెప్పేవారు.ఆరోగ్యం విషమించి హైదరాబాదులో 19 ఫిబ్రవరి, 2009 రోజున మృతిచెందారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని తినండి

**ఎప్పటికీ అసలు హార్ట్ ఎటాక్ రాదు..!**



ప్రస్తుత తరుణంలో చాలా మంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆరోగ్యకరమైన ఆహారాలను తింటున్నారు. వ్యాయామం కూడా చేస్తున్నారు. అయితే గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం లేదు. దీంతో ఎన్ని వ్యాయామాలు చేసినా, పౌష్టికాహారం తీసుకున్నా కొందరు సడెన్ గా హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారు. ప్రాణాలను కోల్పోతున్నారు. కనుక గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ అందుకు తగిన ఆహారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలోనే గుండె ఆరోగ్యాన్ని రక్షించే ఆహారాలు మనకు అనేకం అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ఓట్స్ చాలా ప్రధానమైనవని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. ఓట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని, ముఖ్యంగా గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చని వారు సూచిస్తున్నారు.

**పోషకాలు అధికం..**

ఓట్స్‌ను రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని ఉప్మాలా తయారు చేసి తినవచ్చు. లేదా పాలు కలిపి తినవచ్చు. ఓట్స్ ఎంతో రుచిగా ఉంటాయి. ఓట్స్‌తోపాటు పండ్లను కూడా కలిపి తినవచ్చు. 100 గ్రాముల ఓట్స్‌ను తింటే సుమారుగా 390 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 68 గ్రాములు, ఫైబర్ 11 గ్రాములు, ప్రోటీన్లు 17 గ్రాములు, కొవ్వులు 7 గ్రాములు లభిస్తాయి. ఓట్స్‌లో అనేక రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు బి1, బి3, బి5, బి6, బి9లతోపాటు విటమిన్ ఇ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. కనుక ఓట్స్‌ను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. శరీరానికి పోషణ లభిస్తుంది. ఓట్స్‌లో మాంగనీస్, ఫాస్ఫరస్, మెగ్నిషియం, కాపర్, ఐరన్, జింక్, సెలీనియం అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీర మెటబాలిజం ప్రక్రియను మెరుగు పరుస్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేలా సహాయం చేస్తాయి.

**హార్ట్ ఎటాక్ రాకుండా..**

ఓట్స్‌ను తినడం వల్ల వాటిల్లో ఉండే బీటా గ్లూకాన్ అనే సాల్యుబుల్ ఫైబర్ మన శరీరంలో ఉండే కొలెస్ట్రాల్‌కు అతుక్కుని దాన్ని బయటకు పంపిస్తుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఫలితంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఓట్స్ ఎంతగానో సహాయం చేస్తాయి. ఓట్స్‌ను తినడం వల్ల క్యాలరీలు అధికంగా లభిస్తాయి. కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కారణం వీటిల్లో ఉండే ఫైబర్ అని చెప్పవచ్చు. ఓట్స్‌ను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. అందువల్ల ఓట్స్‌ను తింటే షుగర్ లెవల్స్ తగ్గి దయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి కూడా ఓట్స్ మేలు చేస్తాయి. ఇవి ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్దకం తగ్గుతుంది. ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ ఉన్నవారు ఓట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉన్నవారు ఓట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. ఓట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వాపులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. ఇలా ఓట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# నలుపు రంగు కిస్మిస్‌లలో ఆరోగ్య ప్రయోజనాలు

అవని

**కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి.**

కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

**రక్తహీనత సమస్యకు..**

నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత





సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

**ఎముకల ఆరోగ్యానికి..**

నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఉండే రెస్వెరెట్రాల్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

నలుపు రంగు కిస్మిస్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఈ కిస్మిస్‌లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఈ కిస్మిస్‌లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా నలుపు రంగు కిస్మిస్‌లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ నీటిలో నానబెట్టి తింటే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# జాజికాయతో ఎన్నో ఉపయోగాలు

జాజికాయ గురించి అందరికీ తెలిసిందే. ఇది మన వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటిగా ఉంది. దీన్ని అనేక వంటల తయారీలో ఉపయోగిస్తారు. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద ప్రకారం జాజికాయ అనేక లాభాలను అందిస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్, సెడేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అనేక వ్యాధులకు ఇది ఔషధంగా పనిచేస్తుంది. అయితే జాజికాయను చాలా స్వల్ప మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే శరీరం విష తుల్యంగా మారుతుంది. భ్రాంతి, వికారం, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే జాజికాయను స్వల్ప మోతాదులో తీసుకుంటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**నిద్రలేమి సమస్యకు..** నిద్రలేమి సమస్య ఉన్నవారికి జాజికాయ అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఇందులో మైరిస్టిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సెడేటివ్‌గా పనిచేస్తుంది. నాడీ మండల వ్యవస్థను ప్రశాంతంగా ఉండేలా మారుస్తుంది. కొద్దిగా జాజికాయ పొడిని తీసుకోవాలి. పావు టీస్పూన్ మోతాదులో లేదా అందులో సగం మోతాదులో ఈ పొడిని తీసుకుని దాన్ని ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి తాగాలి. రాత్రి నిద్రించేందుకు 30 నిమిషాల ముందు ఇలా తాగాల్సి ఉంటుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జీర్ణ సమస్యలకు కూడా జాజికాయ అద్భుతంగానే పనిచేస్తుంది. పావు టీస్పూన్ మోతాదులో జాజికాయ పొడిని తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి కలపాలి. ఇందులోనే ఒక టీస్పూన్ తేనె వేసి



కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకు ఒక్కసారి తాగాలి. ఇలా చేస్తుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే గ్యాస్ మొత్తం బయటకు పోతుంది. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది.

**నొప్పులను తగ్గించడంలో..**


నొప్పులను తగ్గించడంలోనూ జాజికాయ అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, అనాల్జెసిక్ గుణాలు ఉంటాయి. కొద్దిగా జాజికాయ పొడిని తీసుకుని కొబ్బరినూనె లేదా నువ్వుల నూనెలో వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని కాస్త వేడి చేయాలి. అనంతరం దీన్ని నొప్పి ఉన్న ప్రదేశంలో రాసి కట్టు కట్టాలి. రాత్రి పూట ఇలా చేయాలి. దీంతో కీళ్ల నొప్పులు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తలనొప్పి ఉన్నవారు జాజికాయ పొడిని గోరు వెచ్చని నీటిలో కలిపి మెత్తని పేస్ట్‌లా చేసి దాన్ని నుదుటిపై రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**దగ్గు, జలుబుకు..**

కొద్దిగా జాజికాయ పొడిని తీసుకుని అందులో తేనె, అల్లం రసం వేసి కలిపి రోజుకు 2 సార్లు తీసుకోవాలి. ఇలా చేస్తుంటే ముక్కు దిబ్బడ, దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గోరు వెచ్చని పాలలో కాస్త జాజికాయ పొడిని కలిపి కూడా తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా దగ్గు, జలుబు, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జాజికాయ పొడిలో కొద్దిగా రోజ్ వాటర్ వేసి కలిపి మెత్తని పేస్ట్ లా మార్చాలి. దీన్ని మొటిమలపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే మొటిమలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే నల్లని మచ్చలతోపాటు కళ్ల కింద ఉండే డార్క్ సర్కిల్స్‌కు కూడా ఈ చిట్కా పనిచేస్తుంది. అలాగే జాజికాయ పొడి, తేనె, నిమ్మరసం కలిపి ఈ మిశ్రమాన్ని రాస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. ఇలా జాజికాయను ఉపయోగించి అందాన్ని కూడా మెరుగు పరుచుకోవచ్చు. ఈ విధంగా జాజికాయ మనకు అనేక విధాలుగా పనిచేస్తుంది.

## పేపర్, నెట్‌వర్కింగ్ రంగాల్లో
# ఐపీవోల సందడి..

**రూ. 300 కోట్ల టార్గెట్‌తో దిగిన కంపెనీలివే..**




పర్యావరణహిత పేపర్ల తయారీలో ప్రసిద్ధి చెందిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, పరికరాల తయారీదారు ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్, తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీకి ముసాయిదా డీఆర్‌హెచ్‌పీలను సమర్పించాయి. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రూ. 300 కోట్ల ఐపీవోను లక్ష్యంగా చేసుకోగా, ఓరియంట్ కేబుల్స్ రూ. 700 కోట్ల సమీకరణకు ప్రణాళికలు రచిస్తోంది. పర్యావరణహిత పేపర్ల తయారీలో ప్రసిద్ధి చెందిన సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, పరికరాల తయారీదారు ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ , తమ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీకి ముసాయిదా డీఆర్‌హెచ్‌పీలను సమర్పించాయి. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ రూ. 300 కోట్ల ఐపీవోను లక్ష్యంగా చేసుకోగా, ఓరియంట్ కేబుల్స్ రూ. 700 కోట్ల సమీకరణకు ప్రణాళికలు రచిస్తోంది.

**సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ ఐపీవో వివరాలు:**

సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమ ఐపీవో ద్వారా రూ. 300 కోట్ల విలువైన షేర్లను తాజాగా జారీ చేయనుంది. అలాగే, ప్రస్తుత షేర్‌హోల్డర్లు 3,22,00,000 షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (%ాఖీ%) విధానంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 5 గా నిర్ణయించారు. ఈ ఐపీవో ద్వారా సమకూరిన నిధులను కంపెనీ వ్యర్థాల నుంచి 14 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పవర్ ప్లాంట్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 177.507 కోట్లు ఉపయోగించనుంది. అదనంగా, రూ. 34.639 కోట్లను ప్రస్తుత తయారీ ప్లాంట్‌లో రీవైండర్, షీటర్ సామర్థ్యాల మెరుగుదల, ఇన్-హౌస్ వేర్‌హౌస్‌ల నిర్మాణానికి కేటాయించనున్నారు. సుమారు రూ. 72 కోట్లను నిర్దిష్ట రుణాల చెల్లింపునకు, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోనున్నారు. సిల్వర్‌టన్ ఇండస్ట్రీస్.. రైటింగ్, ప్రింటింగ్ పేపర్, క్రాఫ్ట్ పేపర్, కప్‌స్టాక్ పేపర్ వంటి పర్యావరణహిత స్పెషాలిటీ పేపర్ ఉత్పత్తులను రిటైల్, కార్పొరేట్, విద్య, ప్రభుత్వ రంగ సంస్థలకు అందిస్తోంది.


**ఓరియంట్ కేబుల్స్ లిమిటెడ్ ఐపీవో వివరాలు:**

ఓరియంట్ కేబుల్స్ (ఇండియా) లిమిటెడ్ ఐపీవో కింద షేర్ల విక్రయం ద్వారా రూ.700 కోట్ల వరకు నిధులు సమీకరించాలని చూస్తోంది. ఇందులో రూ. 320 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, సెల్లింగ్ షేర్‌హోల్డర్లు రూ. 380 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 1 గా ఉంటుంది. ఇష్యూ ద్వారా సమకూరిన నిధుల్లో సుమారు రూ. 91.50 కోట్లను తయారీ ప్లాంట్‌లో యంత్ర పరికరాల కొనుగోలు, సివిల్ పనుల కోసం కేటాయించనున్నారు. సుమారు రూ. 155.50 కోట్లను రుణాల చెల్లింపునకు ఉపయోగించనుండగా, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకుంటారు. ఈ కంపెనీ దాదాపు రెండు దశాబ్దాలుగా బ్రాడ్‌బ్యాండ్, టెలికాం, డేటా సెంటర్లు, రెన్యువబుల్ ఎనర్జీ వంటి రంగాలకు నెట్‌వర్కింగ్ కేబుల్స్, సొల్యూషన్స్, స్పెషాలిటీ పవర్, ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్, ఇతర సంబంధిత ఉత్పత్తులను అందిస్తోంది.

# అప్పుల నుంచి మిమ్మల్ని బయటపడేసే 5 సూత్రాలు

ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్ అధిక ఖర్చుల వల్ల అప్పుల్లో చిక్కుకునే వారికి కొన్ని ముఖ్యమైన సూచనలిచ్చారు. కొత్త కార్లు, క్రెడిట్ కార్డ్ వడ్డీలు, జూదం, పెద్ద ఇళ్ళు, సంక్లిష్ట పెట్టుబడులు వంటి అనవసరమైన ఖర్చులను నివారించాలని సూచించారు. సరళమైన జీవనశైలి, తెలివైన పెట్టుబడులు, ఆర్థిక క్రమశిక్షణ ద్వారా ఆర్థిక స్వతంత్రం సాధించవచ్చని ఆయన వివరించారు. ప్రస్తుత కాలంలో డబ్బు సంపాదించడం పెద్ద విషయం కాదు.. సంపాదించిన దాన్ని పొదుపు చేయడం ముఖ్యం. చాలా మంది ఎంత సంపాదించినా.. నెలఖారున అప్పులు చేస్తుంటారు. అందుకు కారణం దుబారా ఖర్చులు. వాటిలో ఖరీదైన కార్లు, విలాసవంతమైన ఇళ్ల నుండి బ్రాండెడ్ వస్తువుల వరకు సోషల్ మీడియాలో ప్రగల్భాలు పలకాలనే ఒత్తిడి వరకు లెక్కలేనన్ని మార్గాలు ఉన్నాయి. ఇలా అనవసరంగా ఖర్చు చేసే ఇబ్బందులు తప్పవు. మరి ఇలాంటి అలవాటు ఉన్నవారికి ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్ కొన్ని సూచనలు ఇచ్చారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

1. కొత్త కారు కొనడం.. ఎవరికైనా కొత్త ఉద్యోగం లేదా ప్రమోషన్ వచ్చినప్పుడల్లా వారి మనసులోకి వచ్చే మొదటి విషయం కొత్త కారు కొనడం. కానీ బఫెట్ దీనిని చాలా మంది చేసే



అతిపెద్ద తప్పులలో ఒకటిగా భావిస్తాడు. షోరూమ్ నుండి బయటకు వచ్చిన వెంటనే కొత్త కారు విలువ తగ్గుతుందని, ఈ విలువ ఏటికేడు తగ్గుతూనే ఉంటుందని, కేవలం 5 సంవత్సరాలలో 60 శాతం వరకు తగ్గుతుందని ఆయన చెప్పారు. దాని ప్రయోజనాన్ని అందిస్తున్న కానీ ప్రతిరోజూ మీ బ్యాలెన్స్ షీట్ పై భారంగా మారుతున్న కారు తెలివైన కొనుగోలు కాదు. అదే డబ్బును పెట్టుబడి పెట్టి భవిష్యత్తులో మీకు మంచి రాబడిని పొందే అవకాశం ఉంటే..


2. క్రెడిట్ కార్డ్ వడ్డీ.. క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఒక ఉచ్చుగా బఫెట్ భావిస్తారు. ఒకసారి మీరు దానిలో చిక్కుకుంటే దాని నుండి యటపడటం చాలా కష్టం అవుతుంది. క్రెడిట్ కార్డ్ సౌకర్యం ఎంత తేలికగా ఉంటే, వడ్డీ అంత ఎక్కువగా ఉంటుంది. భారతదేశంలో చాలా క్రెడిట్ కార్డులపై వార్షిక వడ్డీ రేట్లు 30 శాతం కంటే ఎక్కువగా ఉంటాయి. అంటే మీరు రూ.లక్ష బ్యాలెన్స్ ఉంచుకుంటే ఒక సంవత్సరంలో మీరు రూ.30,000 కంటే ఎక్కువ వడ్డీని చెల్లించాల్సి రావచ్చు.

3. జూదం, లాటరీ.. జూదం, లాటరీలను బఫెట్ "గణిత పన్ను" అని పిలుస్తాడు.. అంటే గణితం, తర్కం అర్థం కాని వారిపై విధించే పన్ను. ఈ అలవాట్లు ప్రజలను నిజమైన కృషి, పెట్టుబడి నుండి దూరం చేసి, ఆశ, అదృష్టం భ్రమలో చిక్కుకునేలా చేస్తాయని అంటున్నారు. లాటరీ టిక్కెట్లు కొనడం లేదా క్యాసినోలో బెట్టింగ్ చేయడం మొదట ఆకర్షణీయంగా అనిపించవచ్చు, కానీ అది నెమ్మదిగా ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు, స్వీయ నియంత్రణను తినేస్తుంది. ప్రజలు తరచుగా ఒకసారి జాక్‌పాట్ కొట్టినట్లయితే వారి జీవితం మారిపోతుందని అనుకుంటారు.

4. అవసరమైన దానికంటే పెద్ద ఇల్లు.. బఫెట్ ఇప్పటికీ 1958లో కొన్న ఇంట్లోనే నివసిస్తున్నారు. "ఇల్లు అనేది నివసించడానికి ఒక స్థలం, విజయానికి కొలమానం కాదు." పెద్ద ఇల్లు అంటే ఎక్కువ పన్నులు, నిర్వహణ, సిబ్బంది, బాధ్యతలు. మీకు 2%దీఎఖ% అవసరనప్పుడు కేవలం షో-ఆఫ్ కోసం తీసుకుంటుంటే మీరు ప్రతి నెలా లక్షల రూపాయలు షో-ఆఫ్ కోసం తగలబెడుతున్నట్టే.

5. సంక్లిష్ట పెట్టుబడి ఉత్పత్తులు.. పెట్టుబడి ప్రపంచంలో సరళత, అవగాహనకు బఫెట్ ఎల్లప్పుడూ మద్దతుదారుడు. "అర్థం చేసుకోలేని వ్యాపారంలో ఎప్పుడూ పెట్టుబడి పెట్టకండి." అని బఫెట్ అంటుంటారు. అంటే ఒక పెట్టుబడిని మీరే సరిగ్గా అర్థం చేసుకోలేకపోతే - దాని వెనుక ఉన్న వ్యూహం, నష్టాలు, సంభావ్య రాబడి లేదా దానిపై ఉన్న ఛార్జీలు, అప్పుడు దానిలో పెట్టుబడి పెట్టడం అంటే

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్లో.. బ్లాక్‌బస్టర్ కిలో సేల్



SOUTH INDIA
shopping mall

**హైదరాబాద్, నినాదం) :** దక్షిణ భారత సంస్కృతిలో ఆషాఢమాసం ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని దక్షిణాది రాష్ట్రాల సంప్రదాయాలకు పెద్ద పీట వేసే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు 'షాపింగ్ కిలోల్లో... సంతోషం టన్నుల్లో' క్యాప్షన్తో ఆకర్షణీయమైన పథకాన్ని ప్రకటించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఇందులో భాగంగా కంచిపట్టు చీరలపై అందిస్తున్న '1 చీర కొనుగోలుపై 1 చీర ఉచితం' పథకం ఆషాఢమాస కొనుగోలు ప్రియుల్ని విశేషంగా ఆకర్షిస్తోంది.

**సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి మరికొన్ని అద్భుతమైన ఆఫర్లు:**

- అన్ని రకాల వస్త్రాలపై, సరికొత్త స్టాకుతో 66శాతం వరకు తగ్గింపు
- కలంకారీ పట్టుచీర కొనుగోలుపై 2వ చీర రూ.49లు మాత్రమే (రూ.4,995ల విలువ గల)
- అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్. కిడ్స్ వేర్ పై ఆకర్షణీయమైన ఆఫర్లు

బంగారు ఆభరణాలపై ఈ ఆషాఢంలో ఎవ్వరూ ఇవ్వలేని, మరెప్పుడూ రాని సువర్ణావకాశం

- ప్రతి గ్రాము బంగారు ఆభరణాల కొనుగోలుపై 2 గ్రా. వెండి ఉచితం
- కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై ఫ్లాట్ రూ.5,000లు తగ్గింపు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్లకు పెద్దసంఖ్యలో విచ్చేస్తున్న కొనుగోలుదారులు వివిధ కేటగిరీలకు చెందిన, వివిధ ధరల్లో అందుబాటులో ఉన్న రకరకాల పట్టు చీరలను పవిత్ర ఆషాఢ పర్వదినాల సందర్భంగా కొనుగోలు చేస్తున్నారు. తమ పథకం విశేష ఆదరణ పొందినందుకు హర్షాన్ని తెలియజేస్తూ, విజయవంతం చేసిన తమ కస్టమర్లకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేతలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




# జూలై 23 వరకు పాఠశాలలకు సెలవు!



తెలంగాణలో ఉత్సాహంగా జరిగే బోనాలు పండుగను పురస్కరించుకుని హైదరాబాద్, సికింద్రాబాద్, చుట్టుపక్కల జిల్లాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించింది. బోనాలు అనేది మహాకాళి దేవికి అంకితం చేయబడిన ఒక ముఖ్యమైన ప్రాంతీయ ఉత్సవం.. ప్రధాన మతపరమైన ఉత్సవాల కారణంగా ఉత్తరప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో పాఠశాలలు ఈ వారం మూసి ఉండనున్నాయి. కన్వర్ యాత్రకు యుపి జిల్లాలు వారం రోజుల సెలవు ప్రకటించగా, బోనాలు పండుగ కోసం తెలంగాణ పాఠశాలలకు జూలై 21న ఒక రోజు సెలవు ఇవ్వనున్నారు. దేశవ్యాప్తంగా మతపరమైన వేడుకలు ఊపందుకుంటున్నందున, ఉత్తరప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలలో పాఠశాలలు ఉత్సవాలకు అనుగుణంగా సెలవు ప్రకటించనున్నారు. కన్వర్ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో వారం రోజుల పాటు పాఠశాలల మూసివేతకు దారితీసింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్, ముజఫర్‌నగర్, బదౌన్, బరేలీ, వారణాసి సహా పలు జిల్లాలు జూలై 16 నుండి జూలై 23 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. శివుని కోసం పవిత్ర గంగా జలాన్ని మోసుకెళ్లే కన్వారియాలు అని పిలువబడే లక్షలాది మంది భక్తులను ఆకర్షించే నెల రోజుల మతపరమైన తీర్థయాత్ర అయిన వార్షిక కన్వర్ యాత్ర నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ముందస్తుగా పాఠశాలలకు సెలవు:**

యాత్ర సమయంలో భారీ జనసందోహం, ట్రాఫిక్ అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా జూలై 23న సావన్ శివరాత్రి కావడంతో, స్థానిక పరిపాలనా సంస్థలు అంతరాయం కలగకుండా, భద్రతను నిర్ధారించడానికి పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ముందస్తుగా మూసివేస్తున్నాయి. మీరట్‌లో జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వికె సింగ్ యుపీ బోర్డు, సిబిఎస్ఇ, ఐసిఎస్ఇలతో అనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలలను జూలై 23 వరకు మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ముజఫర్ నగర్‌లో కూడా ఇలాంటి చర్యలు తీసుకున్నారు. మేజిస్ట్రేట్ అరవింద్ మల్లప్ప బంగారి, రాజేష్ కుమార్‌తో కలిసి కౌన్సిల్, సెకండరీ, టెక్నికల్ బోర్డుల పరిధిలోని విద్యా సంస్థలను మూసివేయాలని ఆదేశించాలని నోటీసు జారీ చేశారు.

## మా రోడ్డు బాగు చేయండి మహాప్రభ



**అల్వాల్, జూలై 17 (నినాదం):** మచ్చ బొల్లారం డివిజన్ చంద్ర నగర్ కాలనీలో గత కొన్ని నెలల నుంచి రోడ్డుపై మురుగు పారుతుంది. దుర్వాసనతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో రోడ్డుపై మీరు నిల్వ ఉండే కాలనీలోకి వెళ్లాలంటేనే వెంటనే ఇబ్బంది గురి అవుతున్నారు.జలమండలి అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు రామారావు, ఉమాకాంత్, జయపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి కోరుతున్నారు.

## శానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య రక్షణ కిట్లు పంపిణీ

### పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి,జులై17,(నినాదం):** ఉప్పల్ డివిజన్ లో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి స్థానిక కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి రక్షణ కిట్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులను నియంత్రణకు చేసే సేవలు మరువలేనివని రక్షణ కిట్లు రెగ్యులర్ గా వినియోగించుకొని విధులు నిర్వహించేటప్పుడు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డివిజన్ ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ చందన, డివిజన్ అధ్యక్షుడు బాకారంలక్ష్మణ్, ఈగా ఆంజనేయులు ముదిరాజ్, తుమ్మల దేవి రెడ్డి, ల ప్రభాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, అలుగుల అనిల్. అల్వాల్ భాస్కర్,విజయ్, బొడిగె మల్లేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**నాచారం, జూలై 17 ( నినాదం) :** బోనాల పండుగ నిర్వహణ మరియు వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో కాప్రా డీసీ జగన్ అధ్యక్షతన బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ఏసిపిలు చక్రపాణి, వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, జలమండలి ఎండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనమహోత్సవ వేడుక



**అల్వాల్, జూలై 17 (నినాదం):** పచ్చదనం పెంపొందించుకోవడం అందరి బాధ్యత మొక్కలు పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అక్షర ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మైథిలి సుందరం అన్నారు. అక్షర విద్యాలయ పాఠశాల విద్యార్థిని. విద్యార్థులు ప్లే కార్డ్ ప్రదర్శిస్తూ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మైథిలి సుందరం, యజమాన్యం విజయ కుమారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### ప్రజలందరిపై దేవి(కామాక్షి) కురుమారి అమ్మవారి

# ఆశీస్సులు ఉండాలి

### మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



**జవహర్‌నగర్/ యాప్రాల్ జూలై 17 (నినాదం):** దేవి (కామాక్షి) కురుమారి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం యాప్రాల్ పరిధిలోని అమ్ముగూడా అమ్ము బజార్లో శ్రీ దేవి అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భక్తి మార్గంతోనే శాంతియుత వాతావరణం కలుగుతుందని దేవి కురుమారి అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. తమిళ మాసమైన ఆదిమాసం పురస్కరించుకొని (ఆషాడ మాసం మొదలు) శ్రీ శుక్ల పూజారి ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు సంగోజి పరమేష్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి మొదటి తమిళ మాసమైన ఆషాడ మాస పూజలు వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొనడం శుభ ఆనందదాయకమని తెలిపారు. ఈరోజు నుండి నెలరోజుల వరకు తమిళులు అందరూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో కొలుచుకుంటారని పరమేష్ కుమార్ అన్నారు. అమ్ము గూడ యాప్రాలకు 27 లక్షల రూపాయలు గ్రేవీ యార్డుకు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో 314 కోట్ల రూపాయలతో అమ్ముగూడ యాప్రాల్ గ్రేవ్ యార్డులను నవీకరించుతున్నామని తెలిపారు. ఇన్ని వసతులు కల్పించినందుకు నిధులు కేటాయించినందుకు పార్లమెంటు సభ్యులకు తమిళ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి శుక్ల మహేష్, సంగోజి పరమేష్ కుమార్, ఓం ప్రకాష్ ,శ్రీధర్, శివకుమార్, జయసింహ, మనోజ్ ,విశాల్, భీమ్, రామన్, శేఖర్ ,విజయ్ కుమార్, అనిల్ కుమార్ ,విష్ణు, నితిన్ స్వామి, శ్రవణ్ కుమార్ ,కార్తికేయన్ ,మహిళా భక్తులు వరలక్ష్మి, బాలమణి, షణ్ముఖ నందన్ ,దీన్ దయాల్, రంజిత ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భార్యభర్తల మధ్య ఘర్షణ...

### మనస్థాపంతో భర్త ఆత్మహత్య



**జవహర్‌నగర్, జులై 17 (నినాదం):** భార్యభర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా మనస్థాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా మండల పరిధి శివ సాయినగర్ కాలనీలో ఈర్ల జగదీశ్, భార్య హేమ ఇద్దరు పిల్లలతో కలసి నివసిస్తున్నారు. బతుకుదెరువు కోసం హన్మకొండ జిల్లా శాంపేట మం, గోవిందాపురానికి చెందిన జగదీశ్ హైదరాబాద్ కు వలస వచ్చి స్థానికంగా నిర్మాణంలో ఉన్న ఇంటికి కాపాలాదారుడిగా పనిచేస్తుండగా, భార్య ఇళ్లల్లో పారిశుద్ధ్య పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జగదీశ్, భార్య హేమకు తరచూ గొడవలు చోటుచేసుకునేవి. గతంలో.. పెద్దల సమక్షంలో సర్దిచెప్పినా ఇద్దరి ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి భార్యభర్తల మధ్య మర్షణ చోటుచేసుకుంది. భార్య పిల్లలు పక్కనే ఉన్న నివాసంలో పడుకున్నారు. దీంతో మనస్థాపం చెందిన జగదీశ్ (35) గుడిసెలోనే చీరతో ఉరివేసుకుని బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు జగదీశ్‌ను చూడగా.. గుడిసెలో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే చుట్టుప్రక్కల వారు భార్య హేమకు సమాచారం అందించగా వెంటనే చేరుకుని చూడగా అప్పటికే వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందికి దించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. మా కొడుకు జగదీశ్... ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు



**కుత్బుల్లాపూర్, జూలై 17 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కొరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు,సిసి రోడ్లు, డ్రైనేజీ,చెరువు సుందరికరణ, మౌలిక సదుపాయల కోసం 12. 28 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గురువారం దూలపల్లి లోని పలు కాలనీలు, కొంపల్లి ఊరచెరువును కాలినడకన సందర్శించి అక్కడి ప్రజతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిమ్మి దేవేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని అభివృద్ధి పనులను కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్, మున్సిపాలిటీలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. పత్రిక సమావేశం ద్వారా కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 70 లక్షలతో పిఎంఆర్ ఎన్‌క్లేవ్ (నియోలజీస్) నుండి దుర్గా నర్సరీ గార్డెన్స్ ద్వారా చావల వరకు 600 ఎం ఎం దయా ఆర్ సి సి పైప్‌లైన్, కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని రాఘవల్ వేర్ హౌసింగ్ ఎదురుగా (ఓపెన్ లేఅవుట్) నుండి పామ్ మెడోస్ గేట్ వరకు ఇన్నోవేటివ్ స్పేస్‌లను క్రాఫ్టింగ్ మంజూరైందన్నారు. కోటి 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లో పామ్ మెడోస్ గేట్ నుండి శాంతి నగర్ కాలనీ మీదుగా స్ప్లెండిడ్ అపర్ణ పామ్ అవెన్యూ మరియు సహజ సెరీన్ అపార్ట్‌మెంట్ నుంచి పట్టన ప్రకృతి వనము మీదుగా అపర్ణ సెప్టిక్ ట్యాంక్ వరకు 600 ఎం ఎం దయా ఆర్ సి సి పైప్‌లైన్ మంజూరైంది. 45 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని సర్వీస్ రోడ్ వద్ద మికాసా స్టెర్లింగ్ రోడ్డు ద్వారా నోముల నిర్వాణ ద్వారా అపర్ణ పామ్ వరకు ఎస్‌డబ్ల్యూజి పైప్‌లైన్ మంజూరైంది. 43 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.06లో అను ఫర్నిచర్ షాపు నుండి లక్కీ టెంట్ హౌస్ వరకు సిసి రోడ్డు రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. 5 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని వార్డు నెం.1లోని ఊర చెరువు కట్టను సుందరీకరణ పనులు చేపట్టుటకు నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. 35 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో శ్రీ వేద నిలయం నుండి బాలాజీ విల్లాస్ వయా సాయి హంస నిలయం వరకు వైష్ణో ఎన్‌క్లేవ్‌కు చేరుకునే రోడ్డు మంజూరైందన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో వార్డు నెం.08లో నారాయణ స్కూల్ ద్వారా ఎస్ వి రెసిడెన్సీని ఎస్ వి సి బ్రుందావన్ హైట్స్ వరకు మంజూరైందన్నారు. 3 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని పారిశ్రామిక ప్రాంతంలో దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ నుండి ధనరేఖ నిలయం వరకు బి టి రోడ్డు మంజూర అయిందని తెలిపారు.50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో సంజీవని మెడికల్ షాప్ నుండి విబ్రాంత్ విద్యుత్ అపార్ట్‌మెంట్ నుండి దుర్గా ఎన్‌క్లేవ్ వరకు సిసి రోడ్డు మంజూరైందని కూన శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కావాలి శివాజీ,అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి,అశోక్ రెడ్డి,పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్,రాజేష్ గౌడ్, సాయి యాదవ్, నాగరాజు యాదవ్, డప్పు నరేందర్,కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్ , రాజశేఖర్ గార్లతో పాటు కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## రహదారులు మరమ్మతులు చేయండి



**అల్వాల్, జూలై 17 (నినాదం):** మల్కాజ్గిరి జిహెచ్ఎంసి పరిధి లోని మౌలాలి డివిజన్ లోని మారుతీ నగర్ చౌరస్తా నుండి కీర్తి స్టోర్ సూపర్ మార్కెట్ వరకు పాడైపోయిన రోడ్డును సీసీ రోడ్డు గా మార్చి ప్రజలు సాపిగా ప్రయాణం చేయుటకు సౌకర్యం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ. బృందం ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ అజయ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గత మూడు సంవత్సరాల క్రితం ప్రజల అవసరాల నిమిత్తం రోడ్డును తవ్వి డ్రైనేజీ పైప్ లైన్ వేసి మ్యాన్ ఓల్స్ అమచినారు కానీ తవ్విన రోడ్డు వల్ల గుంతలు గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బంది ఏర్పడినది ఇట్టి రోడ్డుపై వాహనాలు వెళ్ళుటకు చాలా ఇబ్బంది పడుచున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ప్రజలు కింద పడి కాళ్లు చేతులు విరిగిన సంఘటనలు కూడా చాలా జరిగినవి ఇట్టి విషయము స్థానిక ప్రజలు రోడ్డు మరమ్మత్తు కొరకు తమ దృష్టికి ఎన్నో మార్లు తీసుకొచ్చిన సమస్య పరిష్కారం రాలేదని అక్కడి ప్రజలు మా పార్టీకి తెలియజేసినందుకు వెంటనే స్పందించి వెంటనే పాడైపోయిన రోడ్డును బాగు చేయాలని కోరడం జరిగింది పై విషయమై అసిస్టెంట్ కమిషనర్ స్పందిస్తూ ఈ విషయం డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్ మండల కార్యదర్శి టి యాదయ్య గౌడ్ సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు ఎస్.కె అజీజ్ బి యాదగిరి ఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



**నాచారం, జులై 17 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం కొరకు కౌండిన్య గౌడ యువజన సంఘం మల్లాపూర్, మీర్పేట్ సభ్యులు ఏర్పాటు చేయుట కొరకు విగ్రహానికి శంకుస్థాపన కొరకు ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డిని సభ్యులు ఆహ్వానించారు. వీరి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ బహుజన వీరుడు అన్యాయాన్ని అక్రమాన్ని రూపుమాపి గోల్కొండ సామ్రాజ్యాన్ని ఏలిన చక్రవర్తిగా కొనియాడారు. ఈ కార్యక్రమానికి కౌండిన్య గౌడ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 17 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన పలువురు పేదలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా బిల్లులు చెల్లించే పరిస్థితుల్లో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయమును బాధ్యత కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి పరిస్థితులను వివరించారు. కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి బ్రతకములో నిధులు మంజూరు చేయించారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాజుల రామారం 125 డివిజన్ శ్రీనివాస్ నగర్ వాసులు కొత్ర కళావతి కి -రూ . 21,500/-, కె .సింధు కు - రూ . 37,500/- మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేదలైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు పొందుటకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## జాతీయ వడ్డెర సంఘం నూతన జాతీయ అధ్యక్షుడిగా పీట్ల శ్రీధర్

### శుభాకాంక్షలు తెలిపిన దండుగుల స్వామి



**కుత్బుల్లాపూర్, జూలై 17 (నినాదం):** జాతీయ వడ్డెర సంఘం నూతన జాతీయ అధ్యక్షులుగా పిట్ల శ్రీధర్ నియమించబడినారు. గురువారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పిట్ల శ్రీధర్ ను వడ్డెర సంఘం నేత దండగుల స్వామి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ తో మాట్లాడుతూ వడ్డెర కులస్తులను ఎస్ టి జాబితాలో చేర్చాలని జాతీయ స్థాయిలో పోరాటాలు చేపట్టి సాధించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరల కులస్తులను గుర్తించి సీట్ల కేటాయించాలన్నారు. వడ్డెర కులస్తులలో సమన్వయము, ఐకమత్యం పెంపొందినప్పుడే సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి సాధిస్తామన్నారు. వడ్డెర కులస్తుల జాతీయ అధ్యక్షుడిగా పిట్ల శ్రీధర్ ఎన్నిక కావడంతో వడ్డెర జాతి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని దండవుల స్వామి కోరారు.

## అనుమతి లేని వెంచర్ల తొలగింపు



**సూర్యాపేట ప్రతినిధి జూలై 17 (నినాదం):** సూర్యాపేట పట్టణంలోని పదో వార్డు కుప్పిరెడ్డి గూడెం సర్వేనెంబర్ 62/ ఏ ఏ 2, రెండవ వార్డు కోమటికుంట సర్వే నెంబర్ 240 నందు 1.5 ఎకరాలలో అనుమతి లేకుండా వేసిన వెంచర్లను గురువారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ . హనుమంత రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది జెసిబి సహాయంతో తొలగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా వెంచర్లు చేయరాదని అటువంటి వెంచర్లలో ప్రజలు ప్లాట్లను కొనుగోలు చేయకూడదని సూచించారు. కొనుగోలుదారులు ఇట్టి విషయాన్ని గమనించాలని తెలిపారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి ఉయ్యాల సోమయ్య, అఖిల్ ,శివాజీ, రెహమాన్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు మానవహక్కుల సంఘం కృషిచేయాలి

### మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్



**జవహర్‌నగర్, జూలై 17 (నినాదం):** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మానవహక్కుల సంఘ కృషిచేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. జవహర్నగర్ కార్పోరేషన్కు చెందిన తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి సోషల్ జస్టిస్ఫర్ ఇంటర్నేషన్ సివిల్ రైట్స్ ప్రతినిధులు గురువారం ఆయన నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యంగం పౌరులకు కల్పించిన హక్కులను పొందేలా వారిని జాగృతం చేయాల్సిన బాధ్యత మీపై ఉం దన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎల్ శ్రావణి ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎంపికైన శావణికి ఎంపి ఈటల రాజేందర్ చేతుల మీదుగా నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎజేఎఫ్ఐసీఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు రంగా శ్రీనివాస్ గౌడ్, ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారం పద్మావతీ, కార్యదర్శి కల్లేటి శ్రీనివాస్, సభ్యులు దమయంతి, ప్రవళిక, శోభారాణి, భాగ్యరేఖ, లలిత, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం





### శాసనసభ్యులు కాలే యాదయ్య

### ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు

**చేవెళ్ల జులై 17(నినాదం):** ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే ముఖ్య లక్ష్యం అని,ఆదిశగా సీఎం రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం కృషి చేస్తున్నారని, స్థానికశాసనసభ్యులు కాలే యాదయ్య,రంగారెడ్డిజిల్లా గ్రంధాలాయల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసుధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబురాల,ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు కాలే యాదయ్య,రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ నేపద్యంలో మహిళలు ఎమ్మెల్యే కాలే యాదయ్య కు బొట్టుపెట్టి, హారతి ఇచ్చి, బోనాలతో ఆహ్వానించారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గం మహిళలకు స్వయం సహాయక ఉపాది సంఘాలకు వి ఎల్ ఆర్ ద్వారా పంపిణీ.నాలుగు కోట్ల 96 లక్షల రూపాయలను బ్యాంకు రుణాల 41 కోట్ల 10 లక్షల రూపాయలను మహిళా డ్వాక్రా సంఘాలకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందన్నారు. మహిళా బాగుంటే ఆ కుటుంబం కూడా బాగుపడుతుందన్నారు.ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా శక్తి సాధ్యమవుతుంది.అనంతరం ఇందిరమ్మ డ్వాక్రా మహిళామణులకు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మ్యాడిమల పి ఎస్ సి ఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్ వైస్ చైర్మెన్ బేగరి రాములు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ మున్సిపల్ పట్టణ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్,చేవెళ్ల నియోజకవర్గం, ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు, డ్వాక్రా సంఘాల మహిళామణులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు, పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం జరగాలంటే మళ్ళీ సారే రావాలి



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 18 నెలలు అవుతున్నప్పటికీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వజ్జపెల్లి రాజు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రజల జీవితాలు బాగుపడాలంటే మళ్ళీ కెసిఆర్ సారే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ నాయకులను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ఎవరిని పలకరించిన సారే కావాలి కారే రావాలి అని చెబుతున్నారని ప్రజలు మార్పు కోరుకుంటే ప్రభుత్వం వారికి మొండి చేతులు చూపెడుతుందని అభివృద్ధి విషయంలో మాటల తప్ప చేతులు లేవని రాజు ఆరోపించారు. తెలంగాణలో రైతులు అరి గోస పడుతున్నారని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని కేసీఆర్ ఉన్నప్పుడే రాష్ట్రంలో పాలన బాగుందని రాజు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పార్టీ కార్యకర్తలు అందరం సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తపరిచారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీపీలు జడ్పిటిసి లు సర్పంచులు మున్సిపాలిటీలు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ప్రజలు పార్టీ శ్రేణులు అందరూ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో వర్షాలు సమృద్ధిగా కురవగా నేడు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరించడం లేదని పేర్కొన్నాడు. రైతు భరోసా పథకం కేవలం ఎన్నికల ముందు ఒకసారి ఇచ్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరమని కేసీఆర్ హయాంలో 11 సార్లు ఇచ్చినప్పుడు ఎన్నిసార్లు సంబరాలు చేసాము తెలపాలని అన్నారు. రైతు మరణాలపై గతంలో ఇచ్చే రూపాయలు ఐదు లక్షల బీమాను నేడు నిలిపివేయడాన్ని తప్పు పట్టాడు అధికారులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా నిజాయితీగా వ్యవహరించాలని కోరారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి

**ఉద్యోగులందరికీ హెల్త్ స్కీము వర్తింపు**
**కరీంనగర్ జిల్లా కలెక్టర్ సేవలు అమోఘం**
**ఎన్జీవోల సంఘం నాయకులు ప్రశంస**



**కరీంనగర్, జులై 17(నినాదం):** కరీంనగర్ జిల్లాలోని టీఎన్జీవో సంఘ భవనంలో గురువారం రోజున టీఎన్జీవోల సంఘ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక కీలక సమస్యలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాల్సిన ముఖ్య అంశాలు, పీఆర్సీ అమలు ఆలస్యం, ఐదు డీఏల పెండింగ్, పెండింగ్ బిల్లుల చెల్లింపుల జాప్యం. సీపీఎస్ రద్దుపై ప్రభుత్వం నిశ్చలత రిటైర్మెంట్ ఉద్యోగుల లబ్ధులపై తీవ్ర ఆలస్యం. సమావేశంలో రిటైర్మెంట్ ఉద్యోగులు అధిక కాలం సేవల అనంతరం కూడా తమ హక్కులైన గ్రాట్యుటీ, పెన్షన్, ఇతర బెనిఫిట్స్ పొందడంలో ఎదురవుతున్న ఆటంకాలపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. అధికారుల చుట్టూ నెలలు, సంవత్సరాలు తిరగాల్సి వస్తున్న పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ప్రతీకగా అభివర్ణించారు. అలాగే, డిఏ లెక్కల వాయిదా, పీఆర్సీ అమలుపై ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను పెంపొందించడానికి హెల్త్ స్కీము ఎంప్లాయ్ హెల్త్ స్కీం ఎంతో అవసరం. రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులు, గెజిటెడ్-నాన్ గెజిటెడ్, ఉద్యోగులందరికీ హెల్త్ స్కీము వర్తించాలి. ప్రభుత్వం పై భారం లేకుండా, ఉద్యోగుల తగిన స్థాయిలో కాంట్రిబ్యూషన్ తీసుకుని ఈ స్కీమ్‌ను సామూహికంగా అమలు చేయాలని హెల్త్ స్కీమ్ కింద క్యాష్‌లెస్ చికిత్స, నాణ్యమైన ఆసుపత్రుల్లో సేవలు అందేలా చూడాలని హెల్త్ కార్డులు సిద్ధం చేసి, ఉద్యోగులకు అందుబాటులోకి తేవాలని. కోరడం జరిగింది ఈ వినతిని సానుకూలంగా పరిగణించి, అన్ని ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పై సమస్యలన్నింటినీ రాష్ట్ర టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర స్థాయిలో మద్దతుతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి తగిన పరిష్కారాలను సాధిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని నాయకులు తెలిపారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో ప్రజాప్రభుత్వ సేవలకు అంకితమై నిబద్ధతతో పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సేవలు అమోఘమైనవని ఎన్జీవోల సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రమాణపత్రాల కన్నా ప్రామాణిక సేవే గొప్పది అనే మాటకు సార్థకంగా నిలుస్తున్నారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అని సంఘ ప్రతినిధులు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మీందర్ సింగ్ సందీప్ రావు జిల్లా సహాధ్యక్షులు రవీందర్ రెడ్డి కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి మహిళా చైర్మన్ ఇరుమల్ల శారదా పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు తిమ్మాపూర్ కార్యదర్శి నాగరాజు చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ కార్యదర్శి గిరిధర్ రావు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కోమ్మేర శ్రీనివాస్ రెడ్డి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తోటరామస్వామి కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి సునీత హరిప్రియ సుస్మిత శైలజ సరిత మహేష్ సందీప్ గోవింద పతి శ్రీనివాస్ నగేష్ గౌడ్ వెంకట్ రెడ్డి కరుణాకర్ అనిల్ కుమార్ లవ కుమార్ అజ్గారుద్దీన్ మల్క రాజేశ్వరరావు అరసవెల్లి రాజేశ్వరరావు బాలాజీ సుమలత బల్బీర్ సింగ్ కయ్యం శ్రీనివాస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు న్యాయం



**కరీంనగర్, జులై 17(నినాదం):** దాదాపు దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శ్రమించిన వాట్ ఇస్ క్రియాశీలక కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వారి రాజకీయ విధులకు సహకరించాలని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి బుధవారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత పునర్నిర్మాణ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్ కు అందజేసిన వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్యుఐ నుండి ప్రస్తుత డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ, గతంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ , మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్‌లో కష్టపడుతున్నానని మా కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని కోరుతూ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇంచార్జి అద్దంకి దయాకర్ కు దరఖాస్తు ఫారం అందజేసినారు.

## బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**మెరుగైన ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత పాటించాలి**
**కార్తికేయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ముక్క శరత్, మౌనిక**



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** ఆధునిక జీవనశైలి వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు ఎంతో ప్రీతి కరంగా తినే జంక్ ఫుడ్, నూనెలో తీసిన పదార్థాలు ఒకసారి వాడిన నూనెను పదేపదే వాడడం వల్ల ప్రాణాంతకమైన జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ గుండె జబ్బులు వస్తున్నాయని జమ్మికుంట శ్రీ కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు ముక్కా మౌనిక లు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలో బాల వికాస ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహారం తోనే వ్యవహారం అని ప్రజలు ఆ విషయంలో ఏది పడితే అది తినకుండా ఆచితూచి తినాలని వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిరిసేడు గ్రామ యువ నాయకుడు జెకె మాట్లాడుతూ ఈరోజుల్లో వైద్యం చాలా ఖరీదు తో కూడుకున్న వ్యవహారంగా మారిందని రోగాలు వచ్చిన తర్వాత బాధపడే కంటే అవి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా సూచి శుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ సాత్వికాహారం పట్ల మక్కువ చూపాలని మహిళలు చైతన్య వంతులైతేనే కుటుంబాలు బాగు పడతాయని తద్వారా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాల వికాస సంస్థ కోఆర్డినేటర్ స్వాతి, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ ఐతే రమేష్, రాము, అలేఖ్య, శృతి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టేకుర్తి మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్‌ని తొలగించాలి



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** ఇల్లందకుంట మండల పరిధిలో మే నెలలో గడ్డివాని పల్లి లో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న గడ్డి కొమరయ్య టేకుర్తి మోడల్ స్కూల్ లో నైట్ వాచ్ మెన్ గా అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నాడు. గడ్డివాని పల్లికి చెందిన ఇలవేణి అనిల్ కుమార్ అతని భార్య పైన గొడ్డలితో నరికాడు ఇట్టి కేసు విషయంపై 15 రోజులు జైలు శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చాడు. కేసు కోర్టు పరిధిలో ఉండగా మళ్లీ నైట్ వాచ్ మెన్ గా టేకుర్తి మోడల్ స్కూల్లో చేయడంతో బాధితుడు అనిల్ కుమార్ గురువారం జిల్లా వారధి సొసైటీ సెక్రటరీ ఆంజనేయులు కి కొమురయ్య ను నైట్ వాచ్మెన్ గా విధుల నుండి తొలగించాలని వినతి పత్రం సమర్పించారు. దీంతో వారధి సెక్రటరీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దగ్గరినుండి రిపోర్టు తెప్పించుకొని విధుల నుండి తొలగిస్తానని హామీ ఇచ్చినట్లు అనిల్ తెలిపారు.

### జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో
# జనరల్ సర్జరీలు ప్రారంభం

**ప్రతి బుధవారం శుక్రవారం ఆపరేషన్లు నిర్వహిస్తాం**
**మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం**
**జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి**



**జమ్మికుంట, జూలై 17 (నినాదం):** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఇకనుండి జనరల్ సర్జరీలు ప్రారంభిస్తున్నామని నేటి నుండి ఈ ఆపరేషన్లు మొదలు పెడుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 13 మంది పురుషులకు ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జులై 11 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జనాభాను కంట్రోల్ చేయడంలో భాగంగా పురుషులకు వేసెక్టమీ ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గురువారం 13 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పురుషులకు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని ముఖ్యంగా ఆపరేషన్ చేయగానే వారు నిర్భయంగా ఇండ్లకు వెళ్లిపోవచ్చని అదే మహిళలకు చేయాల్సి వస్తే రెండు రోజులు రెస్ట్ తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని దీనిని పురుషులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కరీంనగర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నేటి నుండి జనరల్ సర్జరీలు ప్రారంభం....**

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి బుధవారం శుక్రవారం జనరల్ సర్జరీలు ప్రారంభిస్తున్నామని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. 70 రకాల ఆపరేషన్లు ఇక్కడ చేయబడతాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అపెండెక్స్ ఫైల్స్ గడ్డలు సున్తీ ఆపరేషన్ ల తోపాటు వివిధ రకాల జనరల్ ఆపరేషన్లు ఇకనుండి జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని జమ్మికుంట పట్టణ మండల పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆసుపత్రుల లక్ష్యమని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కూడా జమ్మికుంట ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాబోయే రోజుల్లో తమ వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## దివ్యాంగులకు అండగా ఆలయ ఫౌండేషన్...



**జమ్మికుంట, జూలై 17 (నినాదం):** దివ్యాంగులకు అండగా ఆలయ ఫౌండేషన్ తన సేవలను అందిస్తూ ఎంతోమందికి చేయూతనిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది. వీణవంక మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కాశిగంటి పద్మ అనే మహిళ ప్రమాదవశాత్తు కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆమెకు భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆమెకు కృత్రిమ కాలును అందించడం జరిగిందని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలో గత పది సంవత్సరాలుగా విద్యా వైద్యం మరియు ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని ఇవేకాక కంటి చూపు లేని వారికి ఉచితంగా సర్జరీలు చేపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ గంగారం మాజీ సర్పంచ్ కూరపాటి కుమార స్వామి పాల్గొన్నారు

## ఘనంగా విద్యార్థి నాయకుని జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూలై 17 (నినాదం) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరిగాయి. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడెపు సాయికుమార్ మాట్లాడుతూ.. అమ్మ వెంకటేష్ యాదవ్ విద్యార్థి నాయకునిగా తనదైన శైలిలో అంచలంచలుగా ఎదిగి ఎంతోమంది పేద విద్యార్థు లకు విద్యను అందించడంలో ముందుండేవాడని పాఠశాల కళాశాలలో ఎంతోమంది విద్యార్థులు చదువుకోలేని పరిస్థితుల్లో ఉంటే ఆ విద్యార్థులకు తన వంతు సహాయంగా పాఠశాలల్లో కళాశాలలో చేర్పించి, వారికి అన్ని విషయాల్లో కూడా సహాయం చేసే వాడని, విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను తన భుజంపై వేసుకొని తీర్చడం జరిగిందని, ఇలా ఎన్నో సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, జమ్మికుంట పట్టణ స్థాయి నుండి జిల్లా వరకు జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందరితో ఒదిగి ఉండేవాడని అలాంటి వ్యక్తి రానున్న రోజుల్లో ఒక మంచి స్థాయిలో ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని మరొకసారి అమ్మ వెంకటేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షుడు పాత రాజేష్, కొత్తగట్టు శివకుమార్, హర్షత్, ఆదిత్య, సోలమన్, అమీర్, సత్య, కాజా, అజయ్ తదితరులు పాల్గొన్నారు....

## ఫోటోగ్రాఫర్ల సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలి

**సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు**
**తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**



**కరీంనగర్, జులై 17(నినాదం)** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్లు ఐక్యంగా ముందుకు సాగాలని, సంఘాల బలోపేతానికి రాష్ట్ర అసోసియేషన్ పక్షాన ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక టీవీ గార్డెన్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల,సిరిసిల్ల జిల్లాల పట్టణ,మండల అసోసియేషన్ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర అసోసియేషన్ కు అనుబంధంగా ఉన్న ఫోటోగ్రాఫర్ యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఫోటోగ్రాఫర్ కి కుటుంబ భరోసా వర్తిస్తుందని, ఇట్టి పథకం ద్వారా ఇప్పటివరకు 140 కుటుంబాలకు సుమారు 30లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించామని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక కార్యక్రమాలను ప్రారంభిస్తామని అన్నారు. రాష్ట్ర సంఘం ద్వారా ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత అందిస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,రాష్ట్ర కోశాధికారి భీమడి మాధవ రెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి, సౌత్ ఇండియా ప్రతినిధి పూజ రాజేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాకేష్,ఉదయ్,శ్రీనివాస్,ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కస్తూరి శ్యాంసుందర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ పట్టణ, మండలాల అసోసియేషన్ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్లో ఘనంగా బోనాల జాతర



**కరీంనగర్, జులై 17(నినాదం):** తెలంగాణ రాష్ట్రం అనగానే అందరికీ మొదటగా గుర్తుకు వచ్చేది బోనాలు, బోనాలు తెలంగాణ రాష్ట్ర పండుగగా పరిగణించడం జరిగినదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి బోనాల జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రత్యేకత ఉన్నదని ఈ బోనాల పండుగ మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తున్నదని ఈ పండగ ద్వారా సమాజంలో నెలకొన్నటువంటి పలు రుగ్మతలు దుష్ట శక్తులు తొలగి పోతాయని సమాజం చాలా అభివృద్ధి సాధిస్తుందని వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బోనాల సంప్రదాయం తరతరాల నుండి వస్తున్నదని నేటికీ తరగని ఉత్సాహంతో బోనాల యొక్క వైభవం రెట్టింపు అవుతున్నదని వారు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ బోనాల పండుగను చాలా వైభవంగా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా భగత్ నగర్ చౌరస్తా నుండి పాఠశాల వరకు అల్ఫోర్స్ బోనాల జాతర పేరుతో ఊరేగింపును చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనం పండగ వచ్చిందే బోనాలు చేసుకుందామే తుమ్మెద. బోనం మన బోనం బంగారు బోనం. నృత్యాలు అలరింపచేశాయి వేడుకగా నిర్వహించినటువంటి ఏ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ మాతవరణాన్ని రెట్టింపు చేశారు. మన రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బోనాల పండుగను నెల రోజులపాటు చాలా గొప్పగా దేదీప్యమనంగా కుటుంబ సభ్యుల మధ్య ఆకాశమే హద్దుగా ఉన్నట్టు ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకుంటారని చెప్పారు .

'చివరి రోజున అత్యంత ఆసక్తికరమైన కీలక ఘట్టమైన భవిష్యవాణిని వినిపిస్తారని చెప్పారు. బోనాల పండుగ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని కావున వీటిని పరిరక్షించాల్సినటువంటి అవసరం ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి బాధ్యతగా తెలుపుతూ నిర్వర్తించాలని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాభివృక్షాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం



**కరీంనగర్, జులై 17(నినాదం):** లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేఖర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ యొక్క బృహత్తర కార్యక్రమమైన బీద వారి కళ్ళలో వెలుగులు నింపే దానిలో భాగంగా కోరట్ల పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 47 మంది బీదవారికి ఉచిత రవాణా, భోజనం, మందులు, అద్దాలు, అపార అనుభవం కల డాక్టర్స్ బృందం చే ఉచిత క్యాటరక్ట్ సర్జరీ కావించి డిశ్చార్జ్ చేస్తున్న సందర్భంగా డాక్టర్ శ్వేత పేషెంట్స్ నకు తగు సలహాలు సూచనలు తెలియచేశారు.

## న్యాయం కోసం ఫిర్యాదు చేసిన సిలువేరు శ్రీకాంత్



**జమ్మికుంట, జులై 17 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ తనపై తన ఇంటిలోనే దాడి చేసి తనపై తప్పుడు కేసులు పెట్టారని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదని తనకు న్యాయం చేయాలని రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేయడం జరిగిందని సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడండి అని సీఎం కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు ఇస్తే భూ కబ్జాదారులు తనపై భౌతిక దాడులకు దిగడం జరిగిందని తెలిపారు. జమ్మికుంట పట్టణం లోని సర్వే నంబర్ 808 /బి/ఇ/ నందు గల ఒక ఎకరం భూమిని ఎలాంటి పర్మిషన్ లేకుండా, దాని చుట్టూ కాంపౌండ్ పెట్టి ప్లాట్లు చేసి ఇల్లీగల్ గా అమ్ముతున్నారని ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని సిలివేరు శ్రీకాంత్ 1/7 నెలల సీఎం ప్రజా భవన్ ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇది గిట్టని వారు మాపై ప్రజావాణి లో వినతి పత్రం ఇస్తావా అంటూ జులై 9 తారీకు శ్రీకాంత్ వాళ్ల ఇంటికి వెళ్లి తనతోపాటు మా అమ్మ మీద జమ్మికుంట పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నేతలు తక్కలపల్లి రాజేశ్వరరావు, పొనగంటి రాము ,పొన్నగంటి సంపత్, పర్లపెల్లి రమేష్, మంద భాస్కర్, వీళ్ళతో పాటు ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా వారు దీనిపై ఎలాంటి చర్య తీసుకోవడం లేదని గురువారం నాడు డిజిపి ఆఫీసులో వారిపై ఫిర్యాదు ఇవ్వడం జరిగింది అని, తనకి తగు న్యాయం చేయాలనిశ్రీకాంత్ కోరారు.

## వెల్గటూర్‌లో యువకుడి దారుణ హత్య



**వెల్గటూర్,జులై17(నినాదం):** వెల్గటూర్ మండల కేంద్రంలో కిషన్ రావు పేట గ్రామానికి చెందిన సల్లూరు మల్లేష్(26) అనే యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. కిషన్ రావు పేట గ్రామానికి సల్లూరు మల్లేష్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని గత కొంత కాలంగా వేధిస్తున్నాడని సమాచారం. ఈ విషయంలో యువతి కుటుంబ సభ్యులకు మృతుడికి గత కొంత కాలంగా తీవ్ర గొడవలు జరుగుతున్నా యని, ఇరు వర్గాల గొడవల విషయం గతంలోనే పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళాయని సమాచారం. యువకుడు తరచుగా యువతిని వేధిస్తుండడంతోనే యువతి కుటుంబ సభ్యులు కక్ష పెంచుకున్నారని గ్రామంలో వినికిడి. మృతుడు మల్లేష్ ను గురువారం ఉదయం వెల్గటూర్ మండల కేంద్రంలోని పెద్ద వాగు వద్ద కొందరు అటకాయించి తీవ్రంగా దాడి చేసి కోటిలింగాల రోడ్డు లోని పాత వైన్స్ వెనకాల కత్తితో పొడిచి దారుణంగా హత్య చేసి పొలంలో పడేశారు. సమాచారం అందుకున్న డీఎస్పీ రఘు చందర్,సిఐ రాం నర్సింహ రెడ్డి,స్థానిక ఎస్సై ఉమా సాగర్, ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన ప్రాంతాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. హత్యకు సంబంధించిన పూర్తి అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ విచారణలో బండి సంజయ్‌కి నోటీసులు

**కరీంనగర్, జులై 17(నినాదం):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం క్లైమాక్స్ కు చేరింది. బీఆర్ఎస్ పాలనలో అనేక మంది ప్రముఖుల ఫోన్లు ట్యాప్ అయ్యాయనే అంశంపై విచారణ జరుపుతున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం సిట్ అధికారులు ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ప్రముఖుల ను విచారణకు పిలిచి స్టేట్ రికార్డ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తొలుత తెరపైకి తీసుకొచ్చిన నాటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సిట్ నోటీసు లు జారీ చేసింది. బండి సంజయ్‌తో పాటు ఆయన పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతికి కూడా నోటీసులు అందజేసింది. ఈనెల 24న ఉదయం 11 గంటలకు విచారణ కు హాజరు కావాలని పేర్కొంది. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున ఆయన వద్దకే వచ్చి స్టేట్ మెంట్ ను రికార్డు చేయాలని పోలీసులు నిర్ణయించారు. అందులో భాగంగా బండి సంజయ్ సూచన మేరకు హైదరాబాద్ లోని దిల్ కుష్ ప్రభుత్వ అతిథి గ్రుహంలో విచారణ జరపాలని పోలీసులు నిర్ణయించారు. బండి సంజయ్ తోపాటు పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతి స్టేట్ మెంట్లను కూడా రికార్డు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వీరంతా అదే రోజు విచారణకు సిద్ధంగా ఉండాలని పేర్కొంటూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మరోవైపు కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను సిట్ పోలీసులు విచారణకు పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేసుకున్న సంగతి విదితమే. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బయట పెట్టిందే బండి సంజయ్ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్లను ట్యాప్ చేస్తున్నారంటూ, మొట్టమొదటగా గళం విన్పించిన నేత బండి.

# కోదాడ కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### గైనకాలజిస్ట్ గైర్హాజరుపై ఆగ్రహం, వసతులపై ఆరా

### మైనారిటీ గురుకుల, ప్రభుత్వ హైస్కూల్ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులకు నిబద్ధతతో చదువు చెప్పాలని సూచన





**కోదాడ( నినాదం):** కోదాడ పట్టణంలోని ప్రభుత్వ దవా ల ఖాన మైనార్టీ గురుకుల పాఠశాల.. బస్టాండ్ ఎదుట ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.. తొలుత ప్రభుత్వ దావకానాను సందర్శించి ప్రసూతి వైద్యురాలు విధుల గైహాజరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు 100 పడకల దవఖాన నిర్మాణ పనులను పరిశీలించారు. తాను ఎప్పుడు తనిఖీకి వచ్చినప్పటికీ వైద్యురాలు విధులలో కనిపించటం లేదని ఈ అంశంపై నివేదిక సమర్పించాలని దవకాన సూపరింటెండెంట్ డాక్టర్ దశరథకు ఆదేశాలు జారీ చేశారు.... ఆ తర్వాత ఔషధాల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు ..పేషెంట్లకు మందులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అసలు సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని డ్యూటీ డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు.... డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నారా లేదా అని ప్రసవం అయిన శిరీష అనే మహిళను అడిగారు ..పుట్టిన బాబుకు వ్యాక్సిన్ వేశారా ..అని ప్రశ్నించారు.. దీంతోపాటు సిటీ స్కాన్ రూమును పరిశీలించారు.. కొత్త బ్లాక్ లో జరుగుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. లేఅవుట్ ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల నివేదికను సమర్పించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.... విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు... కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ తహసిల్దార్ వాజిద్ అలీ.. డి సి ఎస్ హెచ్ వెంకటేశ్వర్లు వైద్యులు ఉన్నారు

**మైనార్టీ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్ తనిఖీ**

మైనార్టీ గురుకుల పాఠశాల ను కలెక్టర్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ .. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిదని నిర్దిష్టమైన లక్ష్యాలతో కష్టపడి చదవాలని సూచించారు.. ఈ సందర్భంగా 35 నిమిషాల పాటు విద్య పట్ల ప్రేరణ ఆసక్తి కలిగేలా పలు మెళుకువలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా కలెక్టర్ అవగాహన కల్పించారు.. ఆ తర్వాత బస్టాండ్ ఎదుట ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పట నా నైపుణ్యాన్ని పరిశీలించారు.. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి విద్యా సంవత్సరంలో నిర్వహించే యాక్షన్ ప్లాన్ను పరిశీలించారు... విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.. పాఠశాలలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని.. గదుల నిర్మాణాన్ని పరిశీలించారు దీంతోపాటు బాలికల టాయిలెట్లకు ఏడు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి వాటి నిర్మాణానికి ఆదేశించారు అలాగే బాలుర టాయిలెట్ల నిర్మాణానికి.. పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించిన తరగతి గదుల ను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడానికి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.... పాఠశాలలో ఆవరణలోని తోటను పరిశీలించి మొక్కలను పెంచాలని అందుకు మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సలీం షరీఫ్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

**మేళ్లచెరువు రోడ్డులోని ఎరువుల దుకాణాల తనిఖీ**

కోదాడ పట్టణంలోనిచంద్రకళ ఎరువుల దుకాణాన్ని పలు షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు . అక్కడ ఉన్న యూరియా డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో తెలుపవలసిందిగా దుకాణ యజమాని పూర్ణచంద్రరావుని అడిగి తెలుసుకున్నారు... అనంతరం కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అలాగే రైతులకు అందిస్తున్న బిల్లుబుక్కును రసీదులను పరిశీలించారు. ఎక్కువగా ఇక్కడ అమ్ముతున్న విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు.

**కోదాడ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ..**

భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవెన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరగా పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కోదాడ తహసిల్దార్ కార్యాలయాలో సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కోదాడ లోని 12 రెవెన్యూ గ్రామాల్లో ఆర్ ఐ రాజేష్ ఆరు రెవిన్యూ గ్రామాలు, జగదీష్ ఆరు రెవెన్యూ గ్రామాలు వారి బృందాలు పరిశీలన చెస్తున్నామని తెలిపారు. రాజేష్ కు 413 దరఖాస్తులు, సాదాబైనామకు 113 , 205 మంది రైతులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని దీనిలో ఇప్పటివరకు 45 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఆర్ ఐ టు జగదీష్ కు ఆరు రెవెన్యూ గ్రామాలలో మొత్తం 495 దరఖాస్తులు రాగా దీనిలో సాదా బైనమాకు 128 రాగ313 నోటీసులు రైతులకు జారీ చేయడం జరిగిందని ఇంకా 54 మందికి నోటీసులు జారీ చేయవలసి ఉందని ఇప్పటివరకు 20 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ అన్నారు

## ఆహార భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్లగొండ ప్రతినిధి జులై 17 (నినాదం):** ఆహార భద్రతపై అవగాహన పెంపుతోపాటు, భారత ఆహార సంస్థ సేవలను సామాన్య ప్రజల దాకా తీసుకెళ్లే దిశగా, "అన్న స్వరాజ్" పత్రికను జిల్లా అధికారులకు అందజేసే కార్యక్రమం గురువారంనల్గొండలో జరిగింది. భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం AGM QC) రాఘవేంద్ర సింగ్ ఈ పత్రికను కలెక్టరేట్ లో నల్గొండ అదనపు కలెక్టర్ (సివిల్ సప్లైస్) జే. శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా AGM QC) రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ, అన్న స్వరాజ్ పత్రిక ద్వారా FCI గత ఆరు దశాబ్దాలలో దేశ ప్రజలకు అందించిన సేవలు, ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సంస్థ ఉద్యోగులు చేసిన విశేష సేవలు ప్రజల దృష్టికి తీసుకెళ్లడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ పత్రిక ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహనను పెంచడంతోపాటు, పోషకాహారంపై దృష్టి సారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ పత్రిక ద్వారా ప్రభుత్వ ఆహార పంపిణీ విధానాలు, మరియు పౌష్టిక ధాన్యాల ప్రాధాన్యత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచవచ్చని అభిప్రాయపడ్డారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాల డీలర్లు , పౌర సరఫరాల శాఖ సిబ్బంది, మరియు సంబంధిత అధికారులకు ఈ పత్రికను పంపిణీ చేసి విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నల్గొండ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హరీష్, భారత ఆహార సంస్థ మేనేజర్ ఆదిమల్ల శంకర్, సంస్థ ప్రజా సంబంధాల విభాగం ఇంచార్జ్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు

**సూర్యాపేట ప్రతినిధి జులై 17(నినాదం):** సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ లెర్నర్ సెంటర్లో డిగ్రీ మొదటి సంవత్సరం బిఏ ,బీకాం, బీఎస్సీ, మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు, కోఆర్డినేటర్ ఎస్ఎస్ఆర్ శాస్త్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్ పాలిటెక్నిక్ ఐటిఐ , రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. చివరి తేదీ 13. 08.2025 వరకు www.braouonline.in ద్వారా ఫీజులు చెల్లించాలని ఇతర వివరాల కొరకు 9440194909, 8106089325 సంప్రదించాలని సూచించారు.

### వరుణ దేవుడా కనుకరించు అంటూ..

## గిరిజనుల పూజలు



**నూతనకల్ జూలై 17 (నినాదం):** మండల పరిధిలోని ఉమ్మడి సోమ్లతండా వాసులు గురువారం వర్షం కోసం గుట్టలో ఉన్న లక్ష్మీనరసింహ స్వామి,ఆంజనేయస్వామి, గండి మైసమ్మ దేవతలకు వరుణుడు కరుణించాలని విస్తరంగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి. దేవతలకు బెల్లం నెయ్యి చేసిన పాయసం సమర్పించారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ దేవుళ్ళ ఆశీస్సులు తండా ప్రజలపై ఉండాలని రైతులు వేసిన పంటలు బాగా పండి ధాన్య సిరులతో తూలతూగాలని వారు దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాన్య, శంకర్, మదారు,ఖీమా,లీమా,రాజు, సుధాకర్,రామచంద్రు,నాగు, మల్సుర్,యువకులు,గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం చాలా గొప్పది

### ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ జూలై 17 (నినాదం):** ప్రపంచ రాజ్యాంగలలో అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగమని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని అందజేసిన సందర్భంగా మాట్లాడతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తుయని చెప్పారు.రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నదని చెప్పారు.రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ చదవి అవగాహన చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి శంకర్ రెడ్డి,దాస్య నాయక్, బాలోజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి ఆరోపణలు రావొద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జులై 17 (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీవో, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి , గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి ,డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ జావహార్ లాల్, ఎంపీడీవో, గృహ నిర్మాణ ఏ ఏ లు తదితరులు ఉన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



**సూర్యాపేట ప్రతినిధి జులై 17 (నినాదం):** పి ఆర్ టి యు టిఎస్ నూతనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అన్ని పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించామని సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ విధానంను రద్దు చేయాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ప్రభుత్వ ఉపాధ్యాయుల వలే సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు . అనంతరం నూతనకల్ మండల పి ఆర్ టి యు టి ఎస్ శాఖ అధ్యక్షుడు ఇరుగు సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పు నాగయ్య అధ్యక్షతన తాళ్ళ సింగారం ఎడవల్లి, మిరియాల, లింగంపల్లి ,మాచినపల్లి, పెద్దనేమిల ,నూతనకల్ పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు వెంకటయ్య, శ్రీనివాస్ ,మన్నె వెంకన్న, శ్రీశైలం, గొలుసు వెంకన్న, సాయిలు, రమేష్ రెడ్డి, సురేందర్, ఇంద్రారెడ్డి, సుధాకర్, నాగరాజు ,వంశీ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమత పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ, జూలై 17 ( నినాదం):** వానకాలం సాగుకు సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని,నారుమల్లు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటారని తెలిపారు. పంటలు సాగు చేసుకున్నందుకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా 17 (నినాదం):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణను స్వయంగా ఫోటో తీసుకున్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజనం బావుంది, స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది, ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఆంగ్ల అధ్యాపకుల కోసం ఇంటర్వ్యూలు

**కమలాపూర్ జులై 17 (నినాదం):** మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు క్లాసులు గంటల ప్రాతిపాదికన బోధించుటకు ఇంగ్లీష్ పిజిటి పోస్టు ఖాళీగా ఉందని ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ డా జి అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తుదారులు తప్పనిసరిగా సంబంధిత సబ్జెక్టులో పీజీ ,బిఈడి అర్హతలు కలిగి ఉండాలని తెలిపారు.దీని కోసం శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ అనిత కోరారు.

### పర్వేదుల- మిర్యాలగూడ

## బస్‌సర్వీస్ ప్రారంభం




**చింతపల్లి, జూలై 17 ( నినాదం) :** దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి పర్వేదుల–మిర్యాలగూడ కు నూతనంగా బస్సును ప్రారభించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండ నుంచి ఉదయం 9:30 గంటలకు బయలుదేరి వయా పెండ్లిపాకుల, అజ్మాపురం, వద్దిపట్ల, పులిచర్ల, పర్వేదుల, చలకుర్తి, హాలియా మీదుగా మధ్యాహ్నం 12:30 గంటలకు మిర్యాలగూడ చేరుకుంటుందని చెప్పారు. తిరిగి అక్కడి నుంచి మధ్యాహ్నం 12:50 గంటలకు బయలుదేరి అదే రూట్ లో 3:50 గంటలకు దేవరకొండ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు బస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### జెఎంసి కమిషనర్ ఎన్. వసంత



**జవహర్‌నగర్ జూలై 17 (నినాదం):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 28వ డివిజన్ లోని ఆదర్శ నగర్ కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరూ తమ వంతు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కల్ని నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని, భవిష్యత్తులో మొక్కలు లేకుంటే ఏ జీవరాసులు కూడా ధరణిపై జీవించలేవని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వృక్షో రక్షతి రక్షితః వృక్షాలను మన రక్షిస్తేనే అవి మనకు ప్రాణవాయువు అందిస్తాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో విరివిగా మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణాచారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాష పల్లి రమేష్ చారి , జవనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి, జేఏసీ ప్రధాన కార్యదర్శి కెకే చారి, విశ్వబ్రాహ్మణ మను మయా సంఘం, చైర్మన్ దయాకర్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం శివాజీ నగర్ అధ్యక్షులు, కర్ణ కంటి పుల్లయ్య చారి, సీనియర్ జర్నలిస్ట్ శంకరాచారి, శ్రీకాంత్ ఆచారి,విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం, శ్రీరామ్ నగర్ అధ్యక్షులు కాసోజు రమేష్ చారి, బి జె ఆర్ నగర్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం, బి తోజు రామాచారి, జేఏసీ ప్రచార కార్యదర్శి గాలయ్య చారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధనసమితి, నాయకులు రాళ్ల బండి భైరవచారి, ముత్తస్వామి కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘం నగేష్ చారి,గౌరవ అధ్యక్షుడు రవీంద్ర చారి గౌరవ అధ్యక్షులు కృష్ణమాచారి అధ్యక్షులు నల్లనాగుల రమేష్ చారి ఉపాధ్యక్షులు పి బాల చారి ప్రధాన కార్యదర్శి ఒగులోజు నవీన్ చారి కోశాధికారి వడ్ల పాండు చారి ఒగులోజు శ్రీనివాస్ చారి, కిరణ్ చారి ,వెంకటేష్ చారి ,మాధవాచారి శ్రీనివాస్ చారి ,వెంకటేష్ చారి సోమయ్య చారి ,సహదేవ్ చారి మహేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షుడిగా సేను రాజేష్

### బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయం

### సామాజిక విద్యావేత్త సేను రాజేష్



**డోర్నకల్ /దంతలాపల్లి జూలై 17 (నినాదం) :** దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్పీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటక్షన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ దోనికన కుమారస్వామి ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షునిగా సేను రాజేష్ నియామకం చేస్తున్నట్లు ప్రకటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాలలు ఎదిగే వయసులో తల్లి దండ్రులు గాని,కుటుంబ సభ్యులు గాని,తోటి మిత్రులు, సహచరులు గాని,పరిసర సమాజ సభ్యులు ఎంతో సంయమనంతో, క్రమశిక్షణతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ అనుకరిస్తూ, అనుసరిస్తూ పెరుగుతాయని,అలాంటి సమయాల్లో,సందర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన ఆలోచనలతో గొప్ప వ్యక్తిత్వం గల బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని,అందుకు మనమందరం మన వంతుగా పూర్తి సహాయ సహకారాలను చిత్తశుద్ధితో అందించాలని ఆయన కోరారు.పోలీసు స్టేషన్ శాఖ సాయి కృష్ణ,శ్రీనివాస్, విద్యార్థి,నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ స్టేట్ లీడర్ మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షణ కోసం ఫోరంకు మా తరఫున పూర్తి సహకారం ఉంటుందని, బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు, దుర్ఘటనలు, అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష పడేటట్లు చూడాల్సివస్తుందని, కాబట్టి అలాంటి ఆలోచనలు చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసలుకోవాలని హెచ్చరించారు.చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, భారత రాజ్యాంగం ఆ బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి అన్నారు.14సం.ల లోపు పిల్లలందరూ స్కూల్లల్లో చదువుకుంటూ ఉండాలని అలా కాకుండా వేరే ఎక్కడో ఒకచోట ఏదో ఒక పని చేసుకుంటూ ఉండకూడదని ఆయన చెప్పారు. అలాంటి పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే, పనిలో పెట్టుకున్న వారితో పాటుగా పెట్టించిన వారు కూడా శిక్షార్హులేనని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,ఆర్ఐ రాజు,మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఘన సన్మానం



**సుల్తానాబాద్, జూలై 17(నినాదం):** సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువా రం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, ప్రభుత్వ న్యాయ వాది దూడం ఆంజ నేయులు లను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు, లైన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా భార్ అసోసియే షన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, మా న్యాయ సేవలను గుర్తించి మమ్మల్ని సన్మా నించినందుకు సంతో షాన్ని వెలిబుచ్చుతూ సమా జానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియా డారు.క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటే టి శ్రీనివాస్, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, దూడం ఆంజనేయులు, పాఠశాల బాధ్యులు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా పంపిణీ చేస్తున్నాం

**- వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ**

**కాగజ్ నగర్, నినాదం :** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టెంటు వేసి యూరియా పంపిణీ జరుగుతుంది. ఇప్పటి వరకు 20000 బస్తాల యూరియా నీ రైతుల కొరకు సొసైటీ నుంచి పంపిణీ చేయడం జరిగింది ఈ విషయంపై ఎవరికైనా వివరణ కావాలనుకుంటే వ్యవసాయ అధికారి రామకృష్ణ ను సంప్రదించలని. ప్రతి రోజు స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాను. ఎలాంటి కొరత రాకుండా చూస్తాము. రైతులకి ఎలాంటి ఇబ్బంది కాకుండా టెంట్ వేసి యూరియా పంపిణీ చేస్తున్న ఏకైక సొసైటీ మన కాగజ్ నగర్ సొసైటీ.ఏదైనా సందేహాలు ఉంటే 9985328868 సంప్రదించాలి.

## అదనపు కలెక్టర్‌గా పి.చంద్రయ్య

**మంచిర్యాల ప్రతినిధి, జూలై 17(నినాదం):** మంచిర్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి.చంద్రయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. పి.చంద్రయ్య గతంలో వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పని చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)ను జిల్లా పౌరసంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్లో అల్ఫోర్స్ విద్యార్థులకు అత్యధిక పతకాలు




**కరీంనగర్, జులై 17(నినాదం)** చెస్ విశ్వక్రీడని, ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు మూడవ ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో అత్యధిక పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపు ఉన్నదని ఈ క్రీడా ద్వారా ప్రత్యేకంగా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని తెలిపారు. విద్యార్థులకు అత్యంత కీలకమైన జ్ఞాపకశక్తితో పాటు సృజనాత్మకత పెరుగుతుందని చెప్పారు ఈ క్రీడా ద్వారా సమాజంలో సమూహాలను ఏర్పాటు చేయవచ్చని సత్సంబాలను సైతం పెంపొందించవచ్చని తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నిపుణులైన కోచ్లతో శిక్షణ ఇప్పిస్తూ, వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి వివిధ రకాల పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా శివారులోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో నిర్వహింపబడిన మూడవ ఆలిండియా ఓపెన్ చేస్ టోర్నమెంట్లలో పాఠశాలకు చెందిన టువంటి అయాన్ -5వ తరగతి, ప్రణవ్ ఆదిత్య - 9వ తరగతి, ఆర్ శివనామ శ్రగ్న-6వ తరగతి, డి.శ్రీతన్-3వ తరగతి, ఎండి షయాన్ ఖాన్- 9వ తరగతి, విహాన్ నాయక్-5వ తరగతి, రుద్రాన్స్ 5వ తరగతి, ఎస్ రావిక్ 6వ తరగతి సహ్నాయా-3 వి తరగతి కాంస్య పతకాలను కైవసం చేసుకోవడంతో పాటు రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వాలని బిఆర్ఎస్ ధర్నా

**-ఎరువులు ఇవ్వలేని కార్మిక శాఖ మంత్రి వివేక్ రాజీనామా చేయాలి : డాక్టర్ రాజా రమేష్ డిమాండ్**



**చెన్నూరు జూలై 17 ( నినాదం న్యూస్ ):** చెన్నూరు నియోజకవర్గం లోని కోటపల్లి మండల కేంద్రం లో బి ఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా, రాజా రమేష్ ఆధ్వర్యంలో రాస్తారోకో రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పై మండిపడ్డారు ఎరువుల పంపిణి కేంద్రం వద్ద రైతులు ఎరువుల కోసం ఆధార్, కార్డులు పట్టుకొని లైన్ లలో పెట్టి గత నాలుగైదు రోజుల నుండి పడిగాపులు గాస్తే కూడా మొక్కువడిగా ఒక్కో బస్తా అదికూడా అందరికి ఇవ్వకుండా కొందరికి మాత్రమే అధికారులు ఇస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు రైతులకు అండగాబి ఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా చేయడం జరిగిందనీ ఇకనైనా వెంటనే మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వాలని కోరారు చెన్నూర్ నియోజకవర్గ రైతులకు సక్రమంగా ఎరువులు ఇప్పించలేని కార్మిక శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని అన్నారు రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ చిత్త శుద్ధి ఉంటే వెంటనే నియోజకవర్గ కేంద్రానికి వచ్చి సరిపడా ఎరువులు ఇప్పించాలని అలాగే రైతులకు ఇబ్బంది కలిగి నందుకు క్షేమపన చెప్పాలని డిమాండ్ చేశారు లేనియెడల బి ఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన జాతీయ రహదారి ద్రిగ్బంధం చేసి పెద్ద మొత్తం లో ఉద్యమిస్తామని హెచ్చరించారు దళితుల కోటలో మంత్రి పదవి వచ్చిన సంగతి మర్చిపోవదని, దళిత, గిరిజనులకు ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే వారికి న్యాయం చేయాలని సూచించారు వ్యారంటీ లేని గ్యారంటీ లను దేవుడెరుగు కానీ రైతన్నాల నోట్లో మట్టికొడుతూ రైతు భీమా,అందరికి రైతు బంధు, రుణమాఫీ లేకుండా రైతుల పట్ల ఈ కాంగ్రెస్ సర్కార్ కర్కాశత్వం తో ఉందని చెన్నూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ ఇంచార్జ్ రాజా రమేష్ మండిపడ్డారు బి ఆర్ఎస్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**



గోదావరిఖని జులై 17 (నినాదం): పాఠశాల ప్రాంగణాలను పరిశు భ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటిం చారు. అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పోట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గోలివాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ఎక్కడా గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురా వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బిసి రిజర్వేషన్‌పై
## సిఎస్‌పిలో సంబరాలు, స్వీట్ల పంపిణీ



**గోదావరిఖని జులై 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఇవ్వడంతో గురువారం ఆర్ జి వన్, సి ఎస్ పి లో సింగరేణి బీసీ ఎంప్లాయిస్?? అసోసియేషన్ ఫిట్ సెక్రటరీ మెరుగు విక్రమ్ స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిహెచ్ పి హెచ్ ఓ డి, పైడిశ్వర్ పాల్గొన్నారు. అనంతరం పైడిశ్వర్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ని గవర్నర్ ఆమోదానికి పంపినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానిలో సిహెచ్ పి అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషను జనరల్ సెక్రటరీ దేవచారి, సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీట్ల చంద్రమౌళి, లైజనింగ్ ఆఫీసరు పెరమండ్లశ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి, కత్రోజు మోహన్ , డివిజన్ కమిటీ నాయకులు మంద రమేష్, చిందం శ్రీనివాస్, ఓసిపి 5 బీసీ ంప్లాయిస్ అసోసియేషన్ ఫిట్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్ ,బీసీ నాయకులు బేబీ శ్రీనివాస్, సిహెచ్ పి ఆఫీస్ స్టాఫ్ సూపర్వైజర్లు ,ఎస్సీ ఎస్టీ మైనారిటీ , అన్ని యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో బీసీ నాయకులు మరియు కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన పద్మశాలీలు



**ధర్మారం జులై 17 (నినాదం):** ఈ రోజు ధర్మపురి క్యాంప్ ఆఫీస్ లో గౌరవనీయులు ఎస్సీ, ఎస్టి, మైనారిటీ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మారం పద్మశాలి సంఘ సభ్యులు మార్యదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఒడ్నాల శంకరయ్య, డాక్టర్ కామిని శ్రీనివాస్ కుంట రాజు దేవసాని సత్యనారాయణ, మరియు సభ్యులు గుర్రం రాజేశం, తన్నేరు లక్ష్మి నర్సయ్య, సిరిమల్ల మోహన్, ఎలిగేటి మహేందర్, విట్ట రవి, గుడిమల్ల సురేష్, పులి విట్టల్,తుమ్మ శ్రీనివాస్,బుదారపు మధు, గౌడ శేఖర్,సుంకే శ్రీనివాస్,కొక్కుల శ్రీనివాస్, కుంట తిరుపతి, ఇప్పలపల్లి సురేందర్, కడారి గంగాధర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలి

**వెంకటేష్ దోత్రే కలెక్టర్**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 17(నినాదం న్యూస్):** నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి విద్యుత్, రోడ్లు భవనాలు, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, తహసిల్దార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బోరిగం గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేసే అంశంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడక గదల ఇండ్లలో లబ్ధిదారులకు అవసరమైన వసతులను పూర్తి స్థాయిలో కల్పించాలన్నారు. మొత్తం 12 బ్లాక్ లలో 228 రెండు పడక గదుల ఇండ్లను నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ త్రాగునీరు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఇతర అన్ని పనుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. త్వరలో మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఇండ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, డిఈ నాగరాజు, హౌసింగ్ పిడి వేణుగోపాల్, మండల తహసిల్దార్ మధుకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, జూలై 17(నినాదం):** అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గురువారంసుల్తానాబాద్ బార్అసోసియే షన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి ఆధ్వర్యం లో జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ న్యాయ వాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి న్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ న్యాయవాదుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బా ర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిరి భూమయ్య,ఏపీపీ శ్యా మ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం అంజనేయులు, న్యాయవాదులు దివాకర్ రావు, భూసారపు బాల కిషన్ ప్రసాద్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్ కు మార్ ,ఆవుల శివ కృష్ణ, అంబాల నర్సయ్య,స్నేహితో పా టు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి



**ధర్మారం జులై 17 (నినాదం):** ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జెరిపోతుల పరశురామ్, ఆధ్వర్యంలో దేశవ్యాప్త లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ఈనెల 23న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై ఈరోజు మండల కేంద్రం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది దళిత బహుజన సంఘాల నాయకులు స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి సందర్భంగా అనంతరం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జెరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ 1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డా బి ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిస్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్,సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడ్డది అంటే నాడు అంబేద్కర్ లేకుంటే నేడు ఆర్బీఐ లేదుఅని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 500 మంది తో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ భాక్స్ లో వెయ్యడం జరిగింది.

### మొక్కలు నాటి
## కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలి





**-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**గోదావరిఖని జులై 17 (నినాదం ) :** ఆర్ జి 1 సింగరేణి ఆధ్వరంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ హాజరై మొక్కలు నాటారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రామగుండంతట పచ్చదనంతో నిండి ఉండాలని, మనమందరం పచ్చదనంతో ప్రకృతిని తీర్చుకుందాం అని మాట్లాడారు. ఎమ్మెల్యే తో ఆర్ జి 1 జిఎం లలిత్ కుమార్, సింగరేణి ఆయా సంస్థ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు. రామగుండం కాలుష్య రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. దీనికి ప్రతి ఒక్క అధికారిక సంస్థలు సహకరించాలని సూచించారు.అదేవిధంగా ఎన్టీపీసీ లో 55 వేల కోట్లతో విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూతపడిన మేడిపల్లి సింగరేణి ప్రాజెక్టు పై 3 వేల కోట్లతో హైడల్ విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మనం చేసే ప్రతి ఒక్క మంచి పనికి ప్రభుత్వం మనతో సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## యూరియా పంపిణీలో ఆలస్యం ఎందుకు

**-బిఆర్‌స్ రాష్ట్ర నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్**



**కాగజ్ నగర్, నినాదం :** కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో యూరియా పంపిణీలో జరుగుతున్న ఆలస్యంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరిశీలన నిర్వహించారు.రైతులకు అధికారులు నిర్దేశించిన తేదీలలో యూరియా సరఫరా చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, దీనిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన డాక్టర్ ప్రవీణ్ కుమార్, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం యూరియా ఇతర ఎరువులపై ఆధారపడుతున్నారని ఆయనప్పటికీ సకాలంలో లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా ఎరువుల పంపిణీ కేంద్రాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేండు గురే శ్యామ్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## న్యాయవ్యవస్థ చాలా పవిత్రమైనది

**-సీనియర్ న్యాయవాది ఉప్పు రాజన్న**



**పెద్దపల్లి జూలై 17 నినాదం:** భారతీయ పౌరులు సమాజానికి మంచి చేయాలి,సామాజిక సేవ చేయాలనే అంకితభావం ఉన్న ప్రతి ఒక్కరూ న్యాయవ్యవస్థను గౌరవించాలి.తద్వారా ప్రజలందరికీ న్యాయవ్యవస్థ ద్వారా సమన్యాయం జరుగుతుందని సీనియర్ న్యాయవాది ఏ.జీ.పీ ఉప్పు రాజన్న పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీసభ్యులకు, న్యాయవాద సోదర,సోదరీమణులకు, ప్రజలందరికీ అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 22న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కాగజ్ నగర్ నినాదం :** కాగజ్ నగర్ మండలనకు సంబంధించిన 58 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు కాగజ్ నగర్ ఎమ్మార్వో మధుకర్ తెలిపారు తేదీ 22.07.2025 మంగళవారము రోజు చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు లబ్ధిదారులు సకాలంలో హాజరు కావలన్నారు

### కేడీసీసీ బ్యాంక్ డిఈని సన్మానించిన
## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని జూలై 17 (నినాదం):** ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ కు నూత నంగా బదిలీ, పదోన్నతిపై వచ్చిన డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్(డిఈ) సందెబోయిన శ్రీనివాస్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మొట్టమొదటిసారిగా గురువారం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం లిమిటెడ్ మంథని కి విచ్చేసిన డిఈ శ్రీనివాస్ కు కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. సహకార బ్యాంకు ద్వారా సంఘ సభ్యులకు, రైతులకు త్వరితగతిన రుణాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. మేనేజర్ ఉదయశ్రీ, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## వారం రోజుల్లో దరఖాస్తుదారుడికి పూర్తి సమాచారం అందించాలి



**మంథని జూలై 17( నినాదం):** దరఖాస్తుదారుడు కోరిన విధంగా సమాచారాన్ని వారం రోజుల్లో అందించాలని మంథని మున్సిపల్ కమిషనర్ కు ఆర్ టి ఐ కమిషన్ ఆదేశాలు గురువారం జారీ చేసింది. మంథని మున్సిపా లిటీకి సంబంధించి 2018 నుండి 2021 వరకు పలు వివరాల సమాచారం కొరకు అప్పటి మంథని మున్సిపల్ కమిషనర్ ను లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, హైకోర్టు న్యాయవాది, ఆర్.టి.ఐ యాక్టివిస్ట్ ఇనుముల సత్యనారాయణ సమాచారాన్ని కోరారు. దాదాపు నాలుగు ఏళ్ల తర్వాత హైదరాబాద్ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో విచారణ చేపట్టి, వారం రోజుల్లోపు దరఖాస్తుదారుడు కోరిన విధంగా పూర్తి సమాచారం ఇవ్వాలని ప్రస్తుత మంథని సిహెచ్ వెంకన్నను ఆర్టిఏ కమిషన్ శాఖ కార్యాలయం వారు ఆదేశించారు. ఇప్పటికైనా స్పందించి, సమాచారం విషయంలో జోక్యం చేసుకున్న ఆర్టిఏ కమిషన్ కు హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## ఔదార్యం చాటిన ఎస్సార్పీ3, 3ఏ గని ఉద్యోగులు




**మంచిర్యాల ప్రతినిధి, జులై 17(నినాదం):** సింగరేణి ఉద్యోగులు మృతి చెందడంతో సహోద్యోగు లందరూ ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్ పి 3, 3ఏ గనిలో విధులు నిర్వహించి ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. తోటి ఉద్యోగులందరూ కలిసి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. తలా కొంత పోగు చేసి బుధవారం కత్తెరసాల రవి ఫిట్టర్ గారి కుటుంబానికి రూ. 2,15,000, ప్యాగ రాజశేఖర్ కుటుంబానికి రూ. 1,27,000 గని మేనేజర్ శ్రీ వెంకట రావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆర్థిక సాయం అందజేసిన ఉద్యోగులందరినీ మేనేజర్ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో గని ఫిట్ సెక్రటరీ మురళి చౌదరి , వెల్ఫేర్ ఆఫీసర్ వెంకన్న , సేఫ్టీ ఆఫీసర్ మహేందర్ గారు, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్ , ఇంజనీర్ ప్రేమ్ కుమార్ , ఆదెపు సురేష్ , బూతగడ్డ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

### జలమయమైన
## కాలనీలు స్కూల్లో హాస్టల్‌లు



**నినాదం కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ లో గురువారం రోజున కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని ప్రధాన రహదారులు కాలనీలన్నీ జలమయమ్ అయినాయి. వరద నీటి ప్రవాహంతో పట్టణంలో పలు ఇళ్లల్లోకి స్కూలుకు హాస్టళ్లకు వరద నీరు ముంచెత్తింది ఎస్సీ బాయ్స్ హాస్టల్ పరిస్థితి అధ్వానంగా తయారైంది లోపలికి వెళ్లలేని పరిస్థితి ప్రధాన ద్వారం ముందే మోకాల్లోతులో వరద నీరు చేరడంతో లోపల ఉన్నవారు బయటకు రాలేక బయట ఉన్నవారు లోపలికి వెళ్లలేక నానా అవస్థలు పడాల్సి వచ్చింది హాస్టల్లో పలు క్లాస్ రూముల్లో ఉరవడంతో విద్యార్థులు వెళ్లామంటే గేటు ముందు నిలిచిపోయింది.కాగజ్ నగర్ మండలం లోని అనుకోడా గ్రామంలో ఉదయం నుండి ఎడితెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి స్కూల్ ఆవరణలో నీరు నిలిచిపోవడం స్కూలు పైకప్పు నుండి నీరు కారడం విద్యార్థులు ఉపాధ్యాయులు ఎటు వెళ్లలేక నీటిలోనే నిలుచుని ఉన్న పరిస్థితి

# అశ్వరావుపేట అభివృద్ధిపై మంత్రి పొంగులేటి ప్రత్యేక ఫోకస్

**మార్నింగ్ వాక్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలన**

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ**





**దమ్మపేట, జూలై 17(నినాదం):** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి బుధవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. ఈ క్రమంలో ఇటీవల మున్సిపాలిటీగా ప్రకటించబడిన అశ్వారావుపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పట్టణ సుందరీకరణ పరిసరాల పరిశుభ్రత తాగునీటి సరఫరా వంటి అంశాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో చర్చించి జరుగుతున్న పనుల నాణ్యతపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజల అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలని పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనుల వేగం పెంచి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు.

**రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ..**

అశ్వరావుపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ పాఠశాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈక్రమంలో పాఠశాలలోని విద్యార్థులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడాడి విద్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపాలపై ఆయన సమీక్షించారు. ఈ క్రమంలో అయన మాట్లాడుతూ పాఠశాలలు మెరుగైన విద్యను అందించటమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల శ్రేయస్సు కోసం నూతన మెనూ ప్రకారం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని వసతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మున్సిపాలిటీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో

# భూ వివాదాలను పరిష్కరించాలి

**అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమావేశం**



**పెద్దపల్లి,జూలై17(నినాదం) :** రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో భూ వివాదాలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి అటవీ శాఖ అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అటవీ ప్రాంతంలో చెట్ల నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని , చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ,రెవెన్యూ శాఖ మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా నూతనంగా అటవీ ఆక్రమణ లకు తావు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు.అటవీ భూములు, పట్టా భూములకు పక్కాగా డిమార్కింగ్ చేయాలని అన్నారు. మండలంలో తహసిల్దార్ తో అటవీ అధికారులు భూముల రికన్సిలేషన్ చేయాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టా భూములలో సాగు చేసుకునే వారి ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు.అటవీ ప్రాంతంలో చిన్న చిన్న అభివృద్ధి పనులకు అవసరమైన మరమ్మత్తు పనులకు అనుమతులు సకాలంలో జారీ చేయాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారులు సురేష్ , జిల్లా అటివి శాఖ అధికారి శివయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీని వాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించాలి

**కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**





**నినాదం కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి విద్యుత్, రోడ్లు భవనాలు, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, తహసిల్దార్ లతో కలిసి బోరిగం గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేసే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారుమొత్తం 12 బ్లాక్ లలో 228 రెండు పడక గదుల ఇండ్లను నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ త్రాగునీరు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఇతర అన్ని పనుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. త్వరలో మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఇండ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ శేషరావు, హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, మండల తహసిల్దార్ మధుకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యం

**జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్**

**కోరుట్ల, జూలై 17(నినాదం):** న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడం లక్ష్యం అని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్ట్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. కోర్టు హాల్ లో జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నారం అరుణ్ కుమార్ తో కేక్ కట్ చేయించి, న్యాయ రంగంలోని వారి సేవలను గుర్తిస్తూ గౌరవ న్యాయమూర్తిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీపీ ప్రణయ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, గుంటుక సురేష్ బాబు, పోతని ప్రవీణ్, మంచాల జగన్, గుంటుక మహేష్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్ , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థ సమాజానికి అండగా నిలుస్తున్న నేపథ్యంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల సేవలు మననం చేసుకుంటూ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం ప్రాముఖ్యతగల విషయం అని నిర్వాహకులు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా న్యాయ పరిరక్షణకు దోహదపడే వ్యక్తులను గౌరవించడం, న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా అంకితభావంతో పని చేయడం అభినందనీయం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు. లయన్ సభ్యులు కోరుట్ల కోర్టు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

# విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 17 (నినాదం) :** గొర్తి ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటగల్లి ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికీ నగదు పురస్కారాలు అందిస్తున్న గోర్తి ఈశ్వర ట్రస్ట్ ఫౌండర్ తిరుపతి రెడ్డికి అభినందనలు తెలిపారు. విద్యతోనే సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని,విద్య సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుందని అన్నారు.విద్యార్థులు సేల్ ఫోన్లకు బంధీలు కాకుండా పుస్తకాలతో స్నేహం చేయాలనీ సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి పదోవతరగతి ఒక పునాది అని దానిని విద్యార్థులు బలంగా నిర్మించుకుంటేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.ఎమ్మెల్యేగా తాను గెలిసినప్పటినుండి ముఖ్యంగా విద్య, వైద్యం పైన ప్రత్యేక ద్రుష్టి పెట్టానని నాణ్యమైన విద్య, వైద్యం నగర ప్రజలందరికి అందించడమే తన లక్ష్యం అన్నారు.నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినులు వైష్ణవికి 15 వేలు, ఆరాధ్యకి 10 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్, ఎంఈవో సాయి రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA


# మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా: పూజాహెగ్డే



రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు– ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు– ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు– తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది.




## ప్రభాస్ ఇంట్లో ఖరీదైన కల్పవృక్షం



సినిమాల విషయం పక్కన పెడితే లైఫ్ స్టైల్ విషయాల్లో ప్రభాస్ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. తాజాగా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన కొత్త ఇంట్లో ఏర్పాటు చేసిన ఒక విలువైన చెట్టుపై ఇప్పుడు అందిరి దీష్టి పడింది. అదే కల్పవృక్షం. ఈ చెట్టు కోసం ప్రభాస్ ఏకంగా రూ. కోటి వరకు ఖర్చు పెట్టినట్టు సమాచారం. ఈ విషయం సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారింది. హిందూ పురాణాలలో కల్పవృక్షంకి ఎంతో ప్రాధాన్యత ఉంది. దేవతల వనంలో ఉండే ఈ చెట్టు–, భక్తుల కోరికలు తీర్చే చెట్టుగా చెప్పబడుతుంది. శాంతి, సంతానం, సంపద లాంటి ఆశయాల కోసం ఈ చెట్టును కొందరు గృహప్రవేశం సమయంలో, పూజ స్థలాల్లో లేదా ప్రత్యేకంగా ఇంటి పెరట్లో ఏర్పాటు చేస్తారు. ఈ చెట్టు వయస్సును బట్టి దాని విలువ నిర్ధారితమవుతుంది. ఇప్పుడు ప్రభాస్ కొనుగోలు చేసిన కల్పవృక్షం వయసు దాదాపు 100 ఏళ్లు. అందుకే దాని ధర ఏకంగా కోటి రూపాయలు దాటిందట. ప్రభాస్ హైదరాబాద్‌లో నిర్మిస్తున్న విలాసవంతమైన కొత్త ఇంటిలో ఈ చెట్టును ప్రత్యేకంగా దిగించి నాటించారట. ఇది కేవలం సౌందర్యాని కోసం కాదు – ఓ శుభం, శాంతిగా ఉండేందుకు ఏర్పాటు– చేసినదట. ఇంత వరకు ఈ రేంజ్‌లో ఉండే కల్పవృక్షం కేవలం ముఖేష్ అంబానీ ఇంట్లో ఉందని సమాచారం. ఇప్పుడు ప్రభాస్ కూడా అదే తరహాలో స్థిరపడినట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్.

## ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు– తెలుస్తోంది. ఆల్రెడీ ట్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు– తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా..అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.

## హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

**ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి**



హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.



## బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

**సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ**

బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీమ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్–టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది.




s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741